చంద్రబాబుపై దాడిని ఖండిచిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిత్యం మానభంగాలు దోపిడీలు దౌర్జన్యాలకు గురవుతూ జీవిస్తే నా ప్రభుత్వం మనుగడ సాగిస్తుందని అలా కాకపోతే ప్రజలు నన్ను మర్చిపోతారని జగన్మోహన్ రెడ్డి భావించి రాక్షసి ఆనందం పొందుతూ పాలన సాగిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు విలేకరుల సమావేశంలో తెలిపారు. నగరంలోని ఎర్రముక్కపల్లి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు రెహమాన్ కార్యాలయంలో బాలదాసు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై పుంగనూరు ప్రజాక్షేత్రంలో జరిగిన దాడి జగన్మోహన్ రెడ్డి రౌడీ పాలనకు నిదర్శనమన్నారు. చంద్రబాబు నాయుడుపై దాడి పులివెందుల సభలో జరిపిస్తే జగన్రెడ్డికి చెడ్డపేరు వస్తుందని గ్రహించి పుంగనూరులో పెద్ద రెడ్డి రామచంద్ర రెడ్డి ద్వారా జరిపించడం జగన్మోహన్ రెడ్డి రౌడీ పాలనకు నిదర్శనమని అంటూ జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం సానుభూతులు పరులు రాష్ట్ర ప్రజలపై ఎన్ని దాడులు దుర్మార్గాలు చేసినా ప్రజా వెల్లువలో జగన్ రెడ్డి పతనం కాక తప్పదని బాలదాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు రెహమాన్, నగర మైనార్టీ సెల్ నగర ఐటీడీపీ అధ్యక్షులు ఇమ్రాన్, వరకుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపీపీ

విశాలాంధ్ర-లింగాల: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లింగాల మండల ఇన్‌చార్జి ఎంపీపీ రమాదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆమె ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పాటుపడతానని, తనకు ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించేందుకు సహకరించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ఎంపీడీఓ సురేంద్రనాథ్ మాట్లాడుతూ ఇది వరకు లింగాల మండల ఎంపీపీగా పనిచేసిన అమృతారెడ్డి వ్యక్తిగత కారణాలతో ఎంపీపీ పదవికి రాజీనామా చేశారన్నారు. ఆమె స్థానంలో మండల వైస్ ప్రెసిడెంటుగా ఉన్న రమాదేవిని ఇన్‌చార్జి మండలాధ్యక్షురాలుగా నియమిస్తూ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఆ మేరకు ఆమె శనివారం బాధ్యతలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు మల్లికార్జునరెడ్డి, మల్లికేశరెడ్డి, బాబాహుసేన్ తదితరులు పాల్గొన్నారు.

కోన గవేశ్వరుడికి ప్రకృతి సోయగాల శోభ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండల మోట్నూతలపల్లె గ్రామ సమీపంలో అటవీక్షేత్రాన వెలసిన కోన గవేశ్వరస్వామికి ప్రకృతి సోయగాల శోభ సంతరించుకోనుంది. ఇక్కడ వెలసిన గవేశ్వరస్వామి ఆలయానికి పురాతన చరిత్ర ఉంది. ప్రాచీనకాలంలో ఈ ఆలయం వెలసినట్లు ఇక్కడి శాసనాలు ద్వారా తెలుస్తోంది. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు ముచ్చుకుంట్ల ఓబులరెడ్డి కృషి చేస్తున్నారు. పండుగలు, పర్వదినాలల్లో గవేశ్వరస్వామికి దూపదీపాలు, నైవేద్యం అందిస్తూ ఆలయ పవిత్రను ఇనుమడింపజేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఇటీవల పులివెందుల పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌ను ఇడుపులపాయలో కలుసుకుని ఆలయ అభివృద్ధి గురించి వివరించారు. ఇందుకు సీఎం జగన్ సానుకూలంగా స్పందించినట్లు ఓబులరెడ్డి వెల్లడించారు. గవేశ్వరస్వామి ప్రాంగణంలో సుమారు రూ.20 లక్షలతో ఏర్పాటు చేయనున్న పార్కు, గార్డెన్‌ను ఏపీ గ్రీన్ బీటిఫికేషన్ కార్పోరేషన్ ఈఈ రమేష్‌బాబు పరిశీలించారన్నారు. పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపిన సీఎం జగన్, సహకరించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, శివభక్తులకు ఇ కొత్తపల్లె పంచాయతీ ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.

పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించే హక్కు టిడిపికి లేదు : ఎంపీపీ

విశాలాంధ్ర-వీరబల్లి : మాజీ ముఖ్యమంత్రి ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని అరాచకాలకు పాల్పడితే సహించేది లేదని వీరబల్లి మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ రాజేంద్ర నాథ రెడ్డితో పాటు రాజంపేట పార్లమెంటరీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు తాటిగుట్ల. నాగిరెడ్డి, పెద్దవీడు సొసైటీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి వైసిపి నాయకులు నరసింహులు, ఆంజనేయులు, శ్రీరాముల రెడ్డి, కుళాయి రెడ్డిలు కలిసి స్థానిక విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ శుక్రవారం పుంగనూరు సంఘటనలో తెలుగుదేశం నాయకులు ముందు జాగ్రత్త చర్యగా కుట్రలకు పాల్పడ్డారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి పై అవాకులు, చవాకులు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పెద్దిరెడ్డి ఎదుగుదలను ఓర్వలేక తమ కార్యకర్తలను రెచ్చ గొట్టి ఇలాంటి సంఘటనలు చేయించడం నీకే చెల్లు అన్నారు. ఆరు నెలల ఓపిక పట్టుకుంటే రాష్ట్రంలో నీకు చరిత్ర లేకుండా చేస్తారన్నారు. ఆ తీర్పు తొందరలో ప్రజలు నీకు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానంపై ఆసక్తి కలిగి ఉండాలి

ఎస్టీయు జిల్లా మైనారిటీ కన్వీనర్ ఎస్.నజీబుల్లా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పాలక సంస్థలోని మునిసిపల్ కార్పొరేషన్ ఉర్దూ స్కూల్ వక్కలపేటలో నో బ్యాగ్‌డే సదర్భంగా జనరల్ ఎలక్ట్రిసిటీ విత్ లెమన్ అనే అంశంపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భగా స్కూల్ హెడ్ టీచర్ ఎస్.నజీబుల్లా మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి బాల్యం నుంచే సైన్స్ పరిజ్ఞానంపై మరియు మన నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగాలపై పూర్తి అవగాహనతో సైన్స్ ప్రిన్సిపల్స్ (శాస్త్రీయ దృక్పథాన్ని) అలవరచు కోవాలన్నారు. సైంటిస్ట్ అయి దేశ పేరును ప్రతిష్టను పెంచాలన్నారు. అనంతరం విద్యార్థులతో జెనరేట్ ఎలక్ట్రిసిటీ విత్ లెమన్ ఎక్స్‌పెరిమెంట్ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే స్థాయి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డికు లేదని టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు పేర్కొన్నారు. అన్నాక్యాంటీన్‌ను ప్రారంభించి నెల రోజులు గడిచిన సంధర్భంగా అన్నాక్యాంటీన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఎం సురేష్‌నాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించే ముందు తన స్థాయి ఏమిటో తెలుసుకొని విమర్శించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాచమల్లు లాంటి ఎమ్మెల్యేలను తన అనుభవంలో ఎంతోమందిని చూసి ఉంటారని అన్నారు. చంద్రబాబు ముందు నిలబడే అర్హత కూడ ఈ ఎమ్మెల్యేకు లేదన్నారు. వరదరాజుల రెడ్డి దగ్గర కౌన్సిలర్‌గా ఉన్న ఎమ్మెల్యే రాచమల్లు వరదరాజులరెడ్డిపై తిరుగుబాటు చేశారని అన్నారు. మరి నీవు వరదను వెన్నుపోటు పొడిచినట్లు కాదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. 14సంవత్సరాలుగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాం అన్నారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యేపై వ్యతిరేకత పూర్తిగా ఉందన్నారు. పులివెందులలో చంద్రబాబు సభకు భారీ ఎత్తున జనాలు రావడంతో అది చూసి ఓర్వలేకనే చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, మజీ మున్సిపల్ చైర్మెన్ ఆసంరఘురామిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏడు శనివారాల వ్రతం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం ఏడు శనివారంల వ్రతం రెండవ వారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కిషోర్ శర్మ మాట్లాడుతూ 28 సంవత్సరాలకు ఒకసారి వచ్చిన అధిక శ్రావణమాసం పుణ్య శ్రావణమాసం కలుపుకొని ఏడు శనివారాల వ్రతము ప్రారంభించడం జరిగిందన్నారు. ఏడు శనివారాల వ్రతంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వారికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలుగుతాయి అన్నారు. రెండవ శనివారం రోజు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. వ్రతంలో పాల్గొన్న మహిళలు తప్పనిసరిగా ప్రతి బుధవారం వారి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూజలో పాల్గొన్న భక్తులు పసుపు, కుంకుమ, ఆకులు, వక్కలు, విడిపూలు, ఐదుమూరల పూలు, గంధము, అగరబత్తులు, కర్పూరము, రెండు ఒలిచిన టెంకాయలు, దక్షిణ, ప్రసాదము స్వీటు, హాట్ మొదలైనవి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు తులసి సురేష్ బాబు, సెక్రెటరీ జనార్ధన్ షష్టి, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు, పూజ అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పౌష్టికాహారం తోనే గర్భవతుల ఆరోగ్యం: ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పౌష్టికాహారం తోనే గర్భవతులు ఆరోగ్యంగా తల్లి బిడ్డలు ఉంటారని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. శనివారం పోరుమామిళ్ల లోని పద్మావతి కళ్యాణ మండపంలో జరిగిన వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కరెంటు రమణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్,బి కోడూరు, పోరుమామిళ్ల కాసినాయన, కలసపాడు మొత్తం ఐదు మండలాల నుండి అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్లు గర్భిణీలు బాలింతలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో దాదాపు 3500 మంది గర్భిణీ మహిళలకు ఐసిడిఎస్ ద్వారా లబ్ధి చేకూరడం జరుగుతుందన్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గర్భవతులకు పుట్టబోయే బిడ్డ దృఢంగా పుట్టాలంటే వారికి మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతో వారి ఇంటికే పోషకాహార కిట్లను పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు మహిళలు బలోపేతం కావాలని జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని వారి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి బద్వేల్ సిడిపిఓ శ్రీదేవి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సిఎం భాష, చెన్ను రాజశేఖర్, ఎంపీటీసీ కల్వకురి రమణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పై క్రిమినల్ కేసులు పెట్టాలి

ప్రతి ప్రాజెక్టుపై చర్చ జరపడానికి వైయస్ఆర్‌సీపీ సిద్ధం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: అల్లర్లకు కారణమైన ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడుపై క్రిమినల్ కేసులు పెట్టాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం తంబల్లపల్లె నియోజక వర్గంలోని అంగల్లు లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంఎల్ఏ లు చింతల రామచంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి,నవాజ్ బాష లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న రౌడీ యిజం భవిష్యత్తులో ఏ రకమైన సంకేతానికి దారితీస్తుందో అర్థం కావడం లేదన్నారు. రోజు రోజుకూ ప్రజాభిమానం కోల్పోతూ, క్యాడర్ ను పోగొట్టుకుంటుండడంతో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. చంద్రబాబు 10 రోజుల ప్రాజెక్టుల సందర్శన పేరుతో చేపట్టిన యాత్ర అల్లర్లు కు దారితీసిందన్నారు. ప్రాజెక్టులపై చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పై అధికార పార్టీ ప్రతి అంశంపై వివరణ ఇచ్చామన్నారు. తన బండారం బయట పడుతుందన్న ఉద్దేశ్యంతో ప్రాజెక్టులపై దృష్టి మరల్చేందుకే రెచ్చగొట్టి అల్లర్లు సృష్టిస్తున్నారన్నారు. ప్రతిపక్షపార్టీకి ప్రాజెక్టులపై అవగాహన లేకనే ఎదురుదాడులకు దిగుచున్నారన్నారు. ప్రాజెక్టులకు ఎవరు రూప కల్పన చేశారు, వాటిని ఎవరు పూర్తి చేశారని వాటి వివరాలు తెలపాలని అడుగుతుంటే వాటిపై సమాధానాలు చెప్పడం లేదన్నారు. పోతిరెడ్డిపాడు వద్దన్న వ్యక్తికి రాయలసీమ ప్రాజెక్టులు గురించి మాట్లాడే ఏరకమైన అర్హత వుందా అని ఆయన ప్రశించారు. ఈ ప్రాంతానికి వరప్రసాదిని అయిన హంద్రీ నీవా ని ఫేస్ 1 నే జీడిపల్లె కు 4 టి ఎం సి లు ఉన్న ప్రాజెక్ట్ ను వద్దు ఇది పనికిరాదని ఇది కేవలం చిన్నప్రాజెక్టు గా చేద్దామని 5 టి ఎం సి లు చేద్దామని చెప్పి కుదించిన వ్యక్తి చంద్రబాబు అని దానిపై ప్రశ్నిస్తే వాటిపై సమాధానాలు చెప్పక వింతగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో కరవును పారదోలాలని అన్ని ప్రాంతాలను సశ్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ ఆశీస్సులతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ లు ద్వారకనాథ రెడ్డి, నవాజ్ బాష, చింతల రామచంద్రా రెడ్డి, తాము కలసి హంద్రీ నీవా అనంతపురం నుంచి రావాలంటే ఆలస్యం అవుతుందని గాలేరు నగరి మీ అనుసంధానం చేయాలని కోరితే, ఆ ప్రాజెక్ట్ ను యుద్ధప్రాతిపదికన చేస్తుంటే దానిపైన ద్వేషం పెట్టుకున్నారన్నారు. ఆవులపల్లె రిజర్వాయర్ కానీ మిగిలిన రిజర్వాయర్లు చేస్తుంటే వాటినపైన ఎవ్వరి ప్రోత్సాహంతో ఎస్ జి టి స్టేలు ఎవ్వరు తెచ్చారో చెప్పాలన్నారు. సమాధానాలు చెప్పే ధైర్యం లేక విర్రవీగి పోతూ నిన్న అంగల్లు, పుంగనూరు లలో ప్రవర్తించిన తీరు సభ్య సమాజం సిగ్గు పడేలా ఉందన్నారు. ప్రాజెక్టులుపైన అవస్తవాలు మాట్లాడుచున్నారని, నిరాదారమైన ఆరోపణలు చేస్తున్నారని,వైఎస్ఆర్ సిపి శ్రేణులు ప్రశాంత వాతావరణంలో ఉదయం వేల ర్యాలీ చేసి వెళ్లి పోయారన్నారు. పుంగనూరులో ఏదో క్రియేట్ చేయాలన్న ఉద్దేశ్యంతో తన రూట్ మ్యాపు లో లేకపోయినా కావాలనే పుంగనూరులోకి వెళ్లారన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి రోజు రోజుకు ప్రజల్లో పెరుగుతున్న వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే తంబల్ల పల్లె,పుంగనూరులలో అల్లర్లు సృష్టించారన్నారు.

ప్రాజెక్టులపై చర్చించేందుకు సిద్ధం

ప్రాజెక్టులుపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు .గాలేరు నగరి, హంద్రీ నీవా పైనా , ప్రతి రిజర్వాయర్ పైనా మాట్లాడుదాం..మీ క్యాడర్ ఎంత మందైనా రండి..శాసన సభ్యులము సింగల్ గానే వస్తామన్నారు.హంద్రీ నీవా ఫేస్ 1 ను వైఎస్ఆర్ పూర్తి చేశారని,కేనాల్స్ కూడా పూర్తి చేసారని, ఫేస్ 2 కూడా దాదాపు పూర్తయిందని ఇందుకు సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఈ జనవరి లో ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు.

రాష్ట్రమా..రావణకాష్టమా :సర్పంచ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రాష్ట్రమా.. రావణ కాష్టమా అని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ అన్నారు. శనివారం పోరుమామిళ్ళలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుంగనూరులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి రాళ్లదాడి చేయించడాన్ని తీవ్రంగా మండిపడ్డారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులపై యుద్ధభేరి ప్రకటించి తెలుగుదేశం పార్టీ హయాంలో మంజూరు చేసిన సాగు, త్రాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేసి వైసిపి పాలన ఇప్పటికి దాదాపు నాలుగున్నరేళ్ల పూర్తి కావస్తున్నా ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కమీషన్లు దండుకొని రాయలసీమతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశం చేశారని పేర్కొన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఈరోజు నుండి టైం లెక్కపెట్టుకో అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం కమిటీ చైర్మెన్ చల్లా రాజగోపాల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో నిరంతరంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం దాదాపు 800మందికి రుచికరమైన కేసరి, పులగం, చట్నీ, వడ, పచ్చిపులుసు ప్రజలకు స్వయంగా వడ్డించారు. అన్నపూర్ణాదేవి ఆశీస్సులతో అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ మొదలుపెట్టి రోజు రోజుకు వేలాది మంది ప్రజలకు అందిస్తున్నారు. ప్రజలు మెచ్చుకోదగ్గ అన్నదాన చల్లా రాజగోపాల్ అని ప్రొద్దుటూరు ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

నారాయణ కళాశాలను సీజ్ చేయాలి:ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని నారాయణ కళాశాలలో ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తున్నారని, వెంటనే ఆ కళాశాలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేసి అంగట్లో సరుకులాగ బేరం ఆడుతున్నారని అన్నారు. అదే కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న ఓ విధ్యార్ధిని దగ్గర ప్రస్తుతం మెటీరియల్ ఉన్నప్పటికి కూడ ఇప్పుడు మళ్లీ ఈ సంవత్సరం పుస్తకాలు ఖచ్చితంగా కళాశాలలోనే కొనాల్సిందిగా ఆ విధ్యార్ధిని తల్లిదండ్రులను ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. మళ్లీ పుస్తకాలు కొనాలని వాళ్లను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా దీనిపై ప్రశ్నించేందుకు వెళ్లిన విధ్యార్థి సంఘం నాయకులను సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని అన్నారు. వారితో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, కనుక తక్షణమే ఈ కళాశాలను సీజ్ చేయాలని అఖిల భారత విధ్యార్థి సమైక్యగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

మానసిక వైద్య నిపుణులు

విశాలాంధ్ర-పీలేరు:-మెంటల్ హెల్త్ ప్రోగ్రాం లో భాగంగా ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ్ కిరణ్, ఎండీ (న్యూరో సైక్యోటరీ) జిల్లెల మంద ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ని సందనర్శించడం జరిగింది.మానసిక సమస్య లు ు మతిమరుపు, మైగ్రేన్ తలనొప్పి, నిద్ర లేకపోవడం, నరాల సమస్య లు, డిప్రెషన్, మానసిక కుంగు బాటు, గుండె దడ, ఆల్కహాల్ దురలవాట్లు మాన్పించడం వంటి సమస్యలు వున్న 10 మంది పేషెంట్స్ ని పరీక్ష చేసి, కౌన్సిలింగ్ చేసి, మందులు ఇవ్వడం జరిగింది. " టెలి మెంటల్ హెల్త్ సర్వీస్ (టెలి - మానస్) " లో భాగంగా మానసిక సమస్య వున్న వాళు ౖ 14416 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సలహాలు, సూచనలు, కౌన్సిలింగ్ పొందవచ్చు. కావున ఈ అవకాశం ని మానసిక సమస్య లు వున్న వాళ్ళు ఉపయోగించుకోవాలని కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లెలమంద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీహె చ్ ఈఓ శివారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అన్నమయ్య , నంద్యాల జిల్లాల ఇన్ చార్జిగా

సిఐ సాధిక్ అలీకి అదనపు బాధ్యతలు

విశాలాంధ్ర-పీలేరు:-విధి నిర్వహణలో ఎక్కడ ఉన్నా ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణలో అందు బాటులో ఉంటానని ములకలచెరువు సీఐ సాధిక్ అలీ అన్నారు. నంద్యాల జిల్లా నేర పరిశోధన అధికారిగా, అన్నమయ్య జిల్లా ఎర్రచందనం అక్రమ రవాణా నియంత్రణ అధికారిగా సిఐ సాధిక్ అలీ కి ఉన్నతాధికారులు అధనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంతకాలం శాంతిభద్రతల పరిరక్షణలో తన మాటకు విలువిచ్చి పోలీసులకు సహకరించిన ములకలచెరువు సర్కిల్ పరిధిలోని మండలాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడ ఉన్నా పేదలకు తన వంతు సహాయ సహకారాలు అందించడంలో ఎన్నటికీ వెనుకాడబోనని తెలిపారు. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడుపడవోయ్ అన్న నానుడిని నిజం చేయడంలో సిఐ సాదిక్ అలి తనకు తానే సాటిగా నిలిచారు. దీనికి ఉదాహరణగా ప్రతి రంజాన్ సందర్భంగా తాను పనిచేసే ప్రాంతంలో నిరుపేదలైన కుటుంబాలను గుర్తించి కులమతాలకతీతంగా వారికి ఇతోదికంగా నిత్యవసరాలు, ధన సహాయం చేయడంలో ఎముక లేని చేయిగా పేరు గడించారు. అంతేకాదు కరోనా సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పీలేరు ప్రాంత జర్నలిస్టులకు సైతం ఆపన్న హస్తం అందించి ప్రతి ఒక్కరి తలలో నాలుక అయ్యారు. ఓవైపు శాంతిభద్రతల పరిరక్షణ మరోవైపు ఉన్నతాధికారుల ఆదేశాలతో లక్ష్య సాధన కోసం రేయి పగలు తేడాలేకుండా టార్గెట్ ను చేధించి ఉన్నతాధికారుల హృదయాలను టచ్ చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని నిరూపించారు. మూడు సంవత్సరాల క్రితం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దోపిడీ కి గురై మహారాష్ట్రలో అటవీప్రాంతంలో వున్న కోట్లాది రూపాయల విలువైన సెల్ ఫోన్లు గల కంటైనర్ ను మారువేషంలో వెళ్ళి సాత్తుతో సహా కిరాతకులైన కంజరబట్ దొంగల ముఠా ఆట కట్టించిన ఘనత ఆయనకే దక్కింది. ఈ సంఘటన దేశవ్యాప్తంగా ఆంధ్ర పోలీస్ గొప్పతనాన్ని చాటింది. అప్పటి చిత్తూరు జిల్లా పోలీస్ బాస్ సెంథిల్ కుమార్ నేతృత్వంలో ఎర్రచందనం స్మగ్లర్లు గుండెల్లో దడపుట్టించి కోట్లాది రూపాయల విలువైన ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకోవడంలో సాధిక్ అలీ నెంబర్ వన్ గా నిలిచారు. ఇకపై పోలీస్ ప్రత్యేక ఉన్నతాధికారి సెంథిల్ కుమార్ నేతృత్వంలో నంద్యాల జిల్లా నేరపరిశోధన మరియు అన్నమయ్య జిల్లా ఎర్రచందనం అక్రమ రవాణా నియంత్రణ అధికారిగా బాధ్యతలు నిర్వహించనున్నారు.

ఆర్టీపీపీలో ధర్నా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఆర్టీపీపీ జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళన కార్యక్రమాలలో భాగంగా శనివారం ఇక్కడ ఉద్యోగులు, కార్మికులు ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ఉద్యోగులు, కార్మికులు హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించ కుండా చర్చల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. ప్రభుత్వం, జెన్‌కో యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాదాలిచ్చారు.

స్వచ్ఛ భారత్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ భారత్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని స్థానిక సర్పంచ్ జానకిరామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల ఆవరణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కూడా పరి శుభ్రంగా ఉండాలంటే ప్రజలు ప్రతి ఒక్కరూ కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్ను పాటించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకరయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తేదేపా ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పాతబస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుయువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ముఖ్యమంత్రి డౌన్..డౌన్ అంట నినాదాలు చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సంధర్భంగా రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో ఆరాచక పాటన సాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని రావణకాష్టలా మార్చారని, అన్ని నియోజికవర్గల్లో వైకాపా నాయకులదౌర్జన్యాలు, దోపిడీలు పెరిగిపోయాన విమర్శించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, సీఎం సురేష్‌నాయుడు, వీఎస్ ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని కొత్త బసాపురం గ్రామానికి గత 40సంవత్సరాల నుండి రోడ్డు లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన 15వ వార్డు సభ్యులు ధర్మిశెట్టి రాజేష్ రోడ్డు కోసం వినూత్న నిరసనను గ్రామస్తులతో కలిసి తెలిపారు. అందులో భాగంగానే మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ గ్రామాలలోకి వెళ్లి కొత్త బసాపురం గ్రామస్తులతో రోడ్డు సమస్యను ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలుగుగంగ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి రోడ్డు సమస్యలను పరిష్కరించాలని అధికారులతో మాట్లాడారు. అనంతరం బసాపురం తెలుగుదేశం పార్టీ యువనాయకులు కోనేటి నాగరాజుతో కలిసి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి భవిశ్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మిల్లు శ్రీనివాసులు, పూజశివయాదవ్, సాంబశివారెడ్డి, సుబ్బరాయుడు, జయరామ్, గంగయ్య, రామకృష్ణ, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల రేట్లు నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పెరిగే ధరలకు హద్దే లేదు రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించడంలో సిగ్గే లేదన్న విధంగా వ్యవహరించడం, చాలా బాధాకరమని, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ పాలక ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ టమోటా 180, పచ్చిమిర్చి 120, ఇతర కూరగాయలన్నీ కూడా 50 రూపాయలకు పైబడే రేట్లు ఉన్నాయని, 40 సంవత్సరాలు నుండి ఏ రోజు కూడా ఇంత రేట్లు కూరగాయలు అమ్మలేదని, కూరగాయలు అమ్మే వ్యాపారస్తులు చాలా బాధపడుతున్నారు. గతంలో 20 బాక్సులు కూరగాయల అమ్ముతుంటే ఈనాడు నాలుగు బాక్సులు కూరగాయలు అమ్మలేని పరిస్థితిలో ఉన్నాము. ఏ కూరగాయలు కొనుక్కోవాలన్నా 50 నుండి వంద రూపాయలు మధ్యలో ఉన్నాయని, ఒక చిన్నపాటి కవర్కు కూరగాయలు రావాలంటే 300 నుండి 400 రూపాయలు అవుతుందని ఈ విధంగా అయితే సామాన్య ప్రజలు ఏమి తినేటట్టు లేవు, ఏమి కొనేటట్టు లేవు నాగులో నాగన్న ఈ ధరలు మండిపాయ అన్న విధంగా కూరగాయ రేట్లు మండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు, చెన్నయ్య, ప్రసాద్,, శ్రీనివాసులు, విశ్వాసమ్మ, బాలమ్మ,, పిడుగు ప్రసాద్, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరు కొత్త గాంధీ నగర్‌కు చెందిన సాల మహాలక్ష్మి (36) అనే వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు శనివారం ఉదయం 9 గంటలకు ఇంట్లో ఉరేసుకుందని భర్త అత్తల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పెళ్లి అయినప్పటి నుండి భర్త తాగుడుకు బానిసై ప్రతిరోజు కొడుతూ ఉండేవాడని, అత్త కూడా కొడుకుకు సహకరించేదని తెలిపారు. శనివారం ఉదయం భర్త మరియు అత్త ఇరువురు కొట్టడంతో ఉరేసుకున్నట్లు ఆమె తల్లి సీతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని విచారిస్తున్నామని తెలిపారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

ప్రచార జాత, మహాసభలను జయప్రదం చేయండి
సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర- కడప రూరల్ : జిల్లాలో ప్రతి గ్రామానికి త్రాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీటి సాధనకై 2023 ఆగష్టు 7 నుండి సెప్టెంబర్ 15 వరకు జరుగు నియోజకవర్గ సదస్సు, ప్రచార జాతాలు, ఆగస్టు 30, 31న బస్సుయాత్ర, 2023 సెప్టెంబర్ 16 న కడపలో జరుగు ప్రాజెక్టుల మహాసభను జయప్రధం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు, వలసలు, ఆత్మహత్యల నుండి రాయలసీమ విముక్తి కావాలంటే కృష్ణా జలాలు రాయలసీమకు మళ్లించాలని చేపట్టిన పోరాటాల ఫలితంగా పాలక ప్రభుత్వాలు ప్రాజక్టుల నిర్మాణానికి పూనుకున్నాయి. సీమ ప్రజల గొంతుకై నిలవాల్సిన ముఖ్యమంత్రి జగన్ ప్రజా ప్రయోజనాలకంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ, సమగ్రాభివృద్ధికి నీటి పారుదలా ప్రాజక్టులు అన్న విషయాన్ని పూర్తిగా విస్మరించి ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్‌పై వచ్చే ఆదాయమే లక్ష్యంగా పనిచేస్తూ మరోమారు సీమ ప్రజలకు అన్యాయం జరుగుతున్నా ప్రశ్నించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ తలపెట్టిన దశల వారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

అపరిచిత నెంబర్ల నుండి వచ్చే వాట్సాప్ కాల్స్‌ను స్వీకరించవద్దు: ఎస్పీ

విశాలాంధ్ర-కడప : ఇటీవలి కాలంలో వాట్సాప్ కాల్స్ ద్వారా అధికంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడి అమాయకుల నుండి రూ.లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్పీ ప్రకటన విడుదల చేశారు. వాట్సాప్ కాల్స్ ద్వారా హానీ ట్రాప్ ఇతర సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ఎస్పీ తెలిపారు. అపరిచితుల నుండి వచ్చే వాట్సాప్ కాల్స్‌ను స్వీకరించవద్దన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో అత్యధికంగా వాట్సాప్ కాల్స్ ద్వారా పలువురు తాము మోసపోయినట్లు ఫిర్యాదు చేస్తున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ఉద్యోగాల పేరిట, డబ్బులు రెట్టింపు చేస్తామంటూ వచ్చే మెసేజ్‌లు, లింక్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని ఎస్పీ తెలిపారు. డబ్బులు రెట్టింపు చేస్తామని చెబుతూ ముందుగా వెయ్యి రూపాయలకు మరుసటి రోజు రూ.500, 1000 అదనంగా కలిపి అకౌంట్‌లో వేసి ఎర వేస్తారని, అనంతరం డబ్బులకు ఆశపడి రూ.లక్షల్లో పెట్టుబడిగా పెట్టే అమాయకులను మోసం చేస్తారని వివరించారు.

ఏపీఎన్జీఓ రాష్ట్ర కౌన్సిల్ మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆగస్టు 21, 22తేదీలలో జరగబోయే ఏపియన్జివో అసోసియేషన్ 21 వ రాష్ట్ర కౌన్సిల్‌కు సంబంధించిన గోడ పత్రికను కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు చేతుల మీదుగా ఆవిష్కరించిన వైస్సార్ కడప జిల్లా యన్.జివో అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్‌యాదవ్ జిల్లా కార్యదర్శ డి.రవికుమార్ జిల్లా కలెక్టర్‌కి, జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్‌కి ఇన్విటేషన్ ఇచ్చి కౌన్సిల్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడప జిల్లా నుండి 21వ స్టేట్ కౌన్సిల్ సమావేశాలకు భారీ ఎత్తున ఉద్యోగులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు తిమ్మారెడ్డి, జిల్లా నాయకులు నిత్యపూజయ, శ్రీనివాసులు, యన్.రాజశేఖర్, బాలపుల్లయ్య, జయలక్ష్మి, సీటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలేశ్వర్ రెడ్డి, సీటీ నాయకులు ఆర్. వీ.నాగార్జున, రాజగోపాల్ రెడ్డి, పద్మనాభం, సుహాసిని, వెంకట్రామరాజు, సురేష్, తాడిపత్రి అధ్యక్షులు శ్రీనువాసులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల తీరుపై సమీక్ష

విశాలాంధ్ర-లింగాల: స్థానిక వైఎస్సార్ క్రాంతిపథం నందు ప్రకృతి వ్యవసాయం కార్యకర్తల తీరుపై డివిజినల్ ఇన్‌చార్జి నరసింహారెడ్డి, మండల ఇన్‌చార్జి భాస్కర్‌రెడ్డిలు శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను రైతులకు పూర్తిస్థాయిలో విశదీకరించాలన్నారు. మోడల్ వినూత్నంగా ఏటీఎమ్ మోడల్, కాయదర్ మోడల్, పలు పంటల మోడల్ అందరూ పాటించేలా రైతులను చైతన్యంతులను చేయాలన్నారు. ఈ దిశగా రైతులకు అందుబాటులో ఉంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింపజేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కృష్ణయ్య, జయనాయక్, యామినీలత, ఇంటర్నల్ కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్ భోభారాణి, అరుణ, గంగాభవాని,బాదుల్లాబీ, మంజుల, జయలక్ష్మి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ పొలికేకు తరలిరండి: డాక్టర్ కుంచం

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 17వ తేదీన కర్నూలు నగరం రాజవిహార్ సెంటరు వద్ద అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న రాయలసీమ పొలికేకకు అశేష జనవాహిని తరలిరావాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం లేదా సీమను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించడం అన్న అంశంపై ఈ సభ వేదికకానుందన్నారు. తాను మొదటి నుంచి చెబుతున్న అంశాలపైనే ప్రత్యేక రాష్ట్రంపై ఉద్యమాలను చేస్తున్నానన్నారు. ఇందులో రెండు అంశాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తున్నానన్నారు. మేధావులు, న్యాయ కోవిదుదలు, నిపుణులు, రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం మేరకు రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి ప్రాధాన్యత ఉంటుందని, ఇక సీమను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలన్న అంశం రెండో ప్రాధాన్యత ఉంటుందన్నారు. మన త్యాగాలతో సర్కారు ప్రాంతవారు బోగాలు అనుభవిస్తుండటం శ్రేయస్కరంకాదన్నారు. రాయలేలిన రతనాసీమగా మార్చడమే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. మన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక రాష్ట్రమే ఏకైక మార్గమన్నారు. కావున రాయలసీమ పొలికేకకు సీమ ప్రాంతంలోని ప్రజలందరూ తండోపతండాలుగా తరలివచ్చి విజయవంతం చేయాలని కుంచం విజ్ఞప్తిచేశారు.

నూతన భవనాలను పరిశీలించిన చైర్మన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని మార్కెట్‌యార్డు ప్రాంగణంలో నిర్మాణం పనులు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమైన నూతన మున్సిపల్ కార్యాలయం, అర్బన్ హెల్త్ సెంటర్ భవనాలను శనివారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈనెల 22 లేదా 23వ తేదీలలో ప్రారంభించేందుకు రంగం సిద్ధమైన నేపథ్యంలో అరకొర పనుల పూర్తికి చైర్మన్ కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డికి దిశ నిర్దేశం చేశారు. ఇక్కడ రూ.1.70కోట్లతో పురపాలిక కార్యాలయం, రూ.80లక్షలతో అర్బన్ హెల్త్ సెంటర్ భవనాలను నిర్మించిన సంగతి తెలిసిందే. అలాగే ఇక్కడ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. వీటిని ప్రారంభించేందుకు వైసీపీకి చెందిన అతిరథ మహారథులు ఇక్కడికి రానున్నారు. ఈనేపథ్యంలో చైర్మన్ కమీషనర్ పగడాల జగన్నాథ్‌తో కలిసి ఇక్కడ పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ గంగిరెడ్డి, లక్కా సురేష్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్ఆర్టీఎస్ కువైట్ సభ్యుల సేవలు ప్రశంసనీయం : మేడపాటి వెంకట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం అనంతసముద్రంకు చెందిన ఆకేపాటి యానాది రెడ్డి జీవనోపాధి కొరకు కువైట్ వచ్చారు. ఎయిర్ కండిషన్ కంపెనీలో హెల్పర్‌గా పని చేస్తున్నారు. దురదృష్టం కొద్దీ 2023 మార్చి 26వ తేదీన పెద్ద నిచ్చెనపై నిలబడి పనిచేస్తూ నిచ్చెన నుంచి కిందపడి తలకు గాయమవడమే గాక వెన్నపూస దెబ్బతింది. తలకు మంచి దెబ్బ తగలడం ద్వారా మతిస్థిమితం పూర్తిగా కోల్పోయి తన వాళ్ళను గుర్తించలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతో యానాదిరెడ్డి తమ్ముడు నరసారెడ్డి ఇండియా తీసుకొని వెళ్ళాలనే నిర్ణయానికి వచ్చి ఆసుపత్రి అధికారులను అడగ్గా ఆసుపత్రి ట్రీట్మెంట్ కొరకు అయిన ఖర్చు కట్టి పేషంట్‌ను డిశ్చార్జ్ చేయాలని చెప్పగా ఏమి చేయాలో అర్థంకాక వైసీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. వెంటనే బాలిరెడ్డి స్పందించి భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి చాలా పేద వారు అని ఆసుపత్రి అధికారులతో మాట్లాడి ఆసుపత్రి ఫీజు మాఫీ చేయించాలని కోరగా ఎంబసీ అధికారులు ఆసుపత్రి అధికారులతో మాట్లాడి పూర్తి ఫీజు మాఫీ చేయించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ చైర్మన్ మేడపాటి వెంకట్ మాట్లాడుతూ కువైట్ ఎంబసీ అధికారులు తెలుగు ప్రజలకు ఆదుకుంటున్న తీరు అభినందనీయమన్నారు. అనంతరం యానాదిరెడ్డి తమ్ముడు నరసారెడ్డి మాట్లాడుతూ మా అన్న విషయంలో సహకరించిన ఏపీఎన్ఆర్టీఎస్ ద్వారా ప్రవాసాంధ్రుల సమస్యలు పరిష్కరిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, చెన్నై నుండి వేలూరు వరకు ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేసిన ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్‌కి, సీఈఓ హేమలతకి డైరెక్టర్ ఇలియాస్, కువైట్ రీజినల్ కో ఆర్డినేటర్ నాయని మహేష్ రెడ్డిలకు అదేవిధంగా ఎంబాసి పేపర్ వర్క్ పూర్తి చేసిన సామాజిక కార్యకర్త సి.రెడ్డయ్య రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపిలో బీసీలకు పెద్దపీట: ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - చెన్నూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తుందని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం చెన్నూరు పంచాయతీ ఆవరణంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుని గా ఎన్నికైన అల్లి శ్రీరామమూర్తి ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే వైయస్సార్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసింది అన్నారు. మండలంలో సొసైటీ అధ్యక్ష పదవి బీసీలకు రాక ఎన్నో ఏళ్లు అవుతుందన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), టౌన్ అధ్యక్షులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి, డిసిఎంఎస్ ప్రతాపరెడ్డి, ఎర్రసాని మోహన్ రెడ్డి, సర్పంచులు సుదర్శన్ రెడ్డి, చంద్ర యాదవ్, ఎంపీటీసీలు నాగిరెడ్డి, వారిష్, సచివాలయ టౌన్ కన్వీనర్ శ్రీనివాసరాజు, చల్లా వెంకటసుబ్బారెడ్డి, యువ నాయకులు కేశవరెడ్డి, సాదు విజయకుమార్, చంద్ర, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే గడప గడప కార్యక్రమం:శెట్టిపల్లి

విశాలాంధ్ర - మైదుకూరు : ప్రజా సంక్షేమం కోసం సీఎం జగనన్న కృషి చేస్తున్నారు అని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు మండల పరిధిలోని గంజికుంట నల్లపురెడ్డిపల్లె గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు అందిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. గ్రామ సంక్షేమ పథకాలాల్లో, ఉన్న సమస్యలపై ఆరా తీస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి,అధిక సంఖ్యలో మైదుకూరు మండల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ సూర్యసాయి ప్రవీణ్‌చంద్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ కడప నగర అభివృద్ధి పనులలో అంబేద్కర్ సర్కిల్ నుండి వై జంక్షన్ కోడలి, గోకుల్ లాడ్జ్ రోడ్డు నుండి కృష్ణ సర్కిల్ వరకు జరుగుచున్న, దేవుని కడప రోడ్డు నుండి మాసాపేట రోడ్డు మరియు కేసీ కెనాల్ రోడ్డు వైన్డింగ్ పనులను సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు ఏపీఎస్పీడీసీఎల్ ఆర్అండ్‌బి శాఖ అధికారులతో కలిసి ఆ యొక్క ప్రాంతాలను పరిశీలించారు. అంబేద్కర్ సర్కిల్ నుండి వై జంక్షన్ కూడలి వరకు జరుగుచున్న వంటి రోడ్డు విస్తరణ పనులను భాగంగా నిర్మిస్తున్నటువంటి డ్రైనేజ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్అండ్‌బి శాఖ అధికారులకు ఆదేశించారు. కృష్ణ సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. కేసీ కెనాల్ రోడ్డు పరిశీలనలో భాగంగా రోడ్డు నిర్మాణ నందు 33 అడుగులు నిర్మించుటకు వేగవంతం చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగా అధికారులకు నాగేంద్రకు ఆదేశించారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న వంటి రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణ పనులను వెంటనే మొదలు పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

మీ భవిషత్తుకు గ్యారంటీ:పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహాశక్తి మీ భవిశ్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామా గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ మండలంలోని తోట్లపల్లె పంచాయతీలో టి.కొత్తపల్లె, పాపిరెడ్డిపల్లె ఎస్సీ, బీసీ కాలనీలో మీ భవిశ్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా ప్రజల పట్ల కక్ష సాధింపు చేస్తుందని, అభివృద్ధి శూన్యం అని పేరుకే పరిపాలన తప్ప చేసిందేమి లేదని అన్నారు. ప్రజలందరు ఆదరించి వైఎస్సార్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రాన్ని రావణకాష్ట చేశారని ప్రజలు అధికార పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 2024ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తే సుపరిపాలన అందించే విశయంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముందడుగు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మిల్లు శ్రీనివాసులు, అమర్‌నాథ్ రెడ్డి, బి.మఠం టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, తోట్లపల్లె పంచాయతీ టీడీపీ యువనాయకులు ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ
టీడీపీ హామీలుగా ఇస్తున్న పథకాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు నామాల వెంకటయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి భవిష్యత్తు గురించి వివరిస్తూ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బత్యాల చెంగలరాయుడు ఆదేశాల మేరకు శనివారం భారీగా టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ముఖ్యముగా మహాశక్తి 18 సంవత్సరాలు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు, తల్లి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000లు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వబడును. అలాగే ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్ లేని ప్రయాణం అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20000లు ఆర్థిక సాయం బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, బీసీ సెల్ నాయకులు నామాల వెంకటయ్య, యూనిట్ ఇన్‌చార్జి వీరాంజనేయులరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మండల ఉపాధ్యక్షుడు మౌలాలి, మంటపంపల్లె టీడీపీ యువ నాయకులు ఉన్నం కిరణ్‌కుమార్, బూత్ కమిటీ కన్వీనర్ ఆలూరు ప్రసాద్, అడ్వకేట్ ప్రవీణ్ కుమార్, టీడీపీ బీసీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆలూరు వెంకటసుబ్బయ్య, ఎంపీ కృష్ణమూర్తి, గోసంగి అయ్యవారయ్య, మండల తెలుగు రైతు అధ్యక్షుడు చామ వెంకటసుబ్బారెడ్డి, ఐటీడీపీ నాయకులు మోదగల హరిప్రసాద్, బి.లక్ష్మీనరసయ్య, కొండమాచుపల్లె మాజీ సర్పంచ్ శ్రీహరి, బి.లక్ష్మీనరసయ్య, కట్టా గోపాలకృష్ణయ్య, గంగయ్య, గోపాల్‌రెడ్డి, లీలా కృష్ణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న మెగా లేఔట్ పరిశీలన

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో నిర్మాణదశలో ఉన్న జగనన్న మెగా లేఔట్‌ను శనివారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డిలు పరిశీలించారు. అక్కడ జరుగుతున్న రహదారి, యూజిడి, నీటి సరఫరా పైపులైను తదితర వాటి పురోగతిని తెలుసుకున్నారు. అనుమతించిన పనులన్నీ గడువులోపు పూర్తిచేయాలని వారు ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సురేంద్రబాబు, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలరు పార్నపల్లె కిశోర్ పాల్గొన్నారు.

వాచ్‌మేన్ దారుణ హత్య

విశాలాంధ్ర-లింగాల: వాచ్‌మేన్ దారుణ హత్యకు గురైన సంఘటన వైఎస్సార్ జిల్లా లింగాల మండలం పార్నపల్లె కోనమల్లేశ్వరస్వామి ఆలయంలో చోటు చేసుకుంది. వాచ్‌మేన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన ఉంటారని, ఆ మేరకు పులివెందుల రూరల్ సీఐ మద్దిలేటి, ఎస్ఐ హృషికేశవరెడ్డిలు కేసు దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. కడప పట్టణానికి చెందిన చిల్లా ఈశ్వరయ్య పదేళ్ల క్రితం కోనమల్లేశ్వరాలయానికి వచ్చి వాచ్‌మేన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలావుండగా శనివారం ఉదయం పూజారి ఆలయానికి చేరుకున్నారు. రక్తపు మరకలు కనిపించడంతో వెంటనే ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో వారందరూ ఆలయ పరిసర ప్రాంతాలను కలియతిరిగారు. పాతవంట గదిలో సందులో ఈశ్వరయ్య రక్తపుమడుగులో కనిపించడాన్ని వారు గమనించారు. ఈ విషయాన్ని పోలీసులకు చేరవేయడంతో సీఐ మద్దిలేటి, ఎస్ఐ హృషికేవరెడ్డిలు వారి సిబ్బందితో కలిసి హత్యా సంఘటన స్థలానికి చేరుకున్నారు. హత్యా సంఘటన ప్రదేశం నుంచి వాచ్‌మేన్ నివాసం ఉండే వరకు జాగిలం వెళ్లింది. వాచ్‌మేన్ ఈశ్వరయ్యను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని ఆ మేరకు హంతకులను త్వరలో పట్టుకుంటామని సీఐ, ఎస్‌లు ఈ సందర్భంగా వెల్లడించారు.

జగనన్నకాలనీ నిర్మాణపై సమీక్ష

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మెప్మా కార్యాలయంలో శనివారం జగనన్నకాలనీ నిర్మాణంపై ఆర్పీలతో సీవోలు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్నహౌసింగ్ లబ్దిదారులతో లబ్దిదారులవాటా రూ.35వేలు అమౌంట్ పెండింగ్ ఉన్నవారితో త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా సిటీజన్స్ ఫీడ్ బాక్ ప్రతి సంఘ సభ్యుల చేయించాలి, సోషల్ ఎకనామిక్ సర్వే సోమవారం లోపు పూర్తి చేయాలని సెక్షన్ హెడ్‌యల్ గంగులయ్య సిబ్బందికి ఆర్పీలకు టార్గెట్ ఇచ్చి ఇచ్చిన, సమయంలో పూర్తి చేయాలని తెలియజేశారు. అదేవిదంగా ఆదిత్య బిర్లా గార్మెంట్స్ నకు ప్రతి ఆర్పీ ముగ్గురిని 18 నుంచి 32 మధ్య వయసు ఉన్న సంఘ సభ్యులను గుర్తించి కంపెనీకి పంపాలని తెలియచేసారు.ఈ సమావేశంలో సీవోలు నాయుడు, నాగన్న హరిత , ఆర్పీలు, ఆదిత్య బిర్లా కంపెనీ నుంచి కిరణ్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ డీలర్ల సమావేశం

విశాలాంధ్ర-కడప : కడప మండలంలోని పురుగుమందులు, ఎరువుల, విత్తనాల డీలర్ల సమావేశం శనివారం వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.వి.సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగుమందులు, ఎరువులు, విత్తనాల డీలర్లందరు నిబంధనల ప్రకారం తమ వ్యాపారాలు చేసుకోవాలన్నారు. నిషేధించబడిన మందులైన గ్లైసెల్, ఫోరేట్, ఎండోసల్ఫాన్ వంటివి అమ్మరాదని తెలిపారు. అనంతరం ఏఓ వి.సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం స్టాక్ రిజిస్టార్ మెయింటనెన్స్ చేయాలని ఎంఆర్పీ ధరలకే ఫర్టిలైజర్స్‌ను అమ్మాలని తెలియజేశారు.

సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులుగా ఆచార్య రామప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయ సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులుగా ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి నియమితులయ్యారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య నియామకపు పత్రాన్ని ఆచార్య రాంప్రసాద్ రెడ్డి అందజేశారు. ఇదివరకు సంచాలకులుగా కొనసాగిన ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి గత నెల 31వ తేదీన పదవీ విరమణ చేయడంతో నూతన నియామకం చేపట్టారు. ఆచార్య రామ ప్రసాద్ రెడ్డి యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులుగా, హ్యూమానిటీస్ డీన్ గా పని చేస్తున్నారు. ఈయన రాయచోటి పీజీ సెంటర్ ఓఎస్‌డిగా బాధ్యతలను చూస్తున్నారు. ఆచార్య రామ ప్రసాద్ రెడ్డి విశేష బోధన అనుభవం ఉంది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా పలు విశ్వవిద్యాలయాలకు సిలబస్ రూపకల్పనలో బిఓఎస్ సభ్యులుగా కొనసాగుతున్నారు. భాషా సాహితీ రంగాల్లో, గ్రంథాలయ పాలనలో విశేషా అనుభవం ఉన్న ఆచార్య రాంప్రసాద్ రెడ్డిని బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులుగా నియమించడం గ్రంథాలయం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విశ్వవిద్యాలయ ఏపీజే అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయ అభివృద్ధిలో విశేష కృషి చేసిన అనుభవం దృష్ట్యా ఈ నియామకం జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

పోటీ ప్రపంచంలో నైపుణ్యత చాలా ప్రాముఖ్యం
అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ సచివాలయంలో పనిచేస్తున్న వార్డ్ సెక్రటరీస్ నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమము డిజిటల్ అడ్ సోషల్ మీడియా అవేర్నెస్ ట్రెనింగ్ ప్రోగ్రాం మీద స్థానిక స్మిత్ రోడ్ లో ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లో జిల్లా సాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కడప కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న ప్రతి సిబ్బందికి నైపుణత చాలా అవసరమని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీద అవగాహన ప్రజల్లో కల్పించి వారికి తోడు ఉండాలని పిలుపునిచ్చారు. శిక్షణ అయినా వార్డు సెక్రెటరీ సర్టిఫికెట్స్ ,మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్‌తో పాటు సిబ్బంది సుబ్బరామిరెడ్డి, తేజ, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

అలివేలు మంగమ్మ నేత్రదానం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం దొండ్లవాగు గ్రామానికి చెందిన సీతారామన్న గారి అలివేలు మంగమ్మ (60 సంవత్సరాలు) శుక్రవారం రాత్రి మరణించడంతో ఆమె భర్త రమేష్ బాబు, కుమారులు సురేంద్ర బాబు, కుమార్తె సుశీల, అల్లుడు వేణునాథ్‌లు నేత్ర దానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు కబురు పంపారు. దీంతో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నేత్రదానంపైన అపోహలు వీడి అందరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలన్నారు. కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరైనా మరణించిన సమయంలో ఆ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై సరైన సమయంలో 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లయితే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరిస్తామన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు గ్రామస్తులు, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృత్తతాభినందనలు తెలిపారు.

పోలీసులపై రాళ్లదాడి ఆక్షేపణీయం

విశాలాంధ్ర-పులివెందుల: అన్నమయ్య జిల్లా పుంగనూరులో మాజీ సీఎమ్ చంద్రబాబు పర్యటన సందర్భంగా జరిగిన ఘర్షణల్లో శాంతిభద్రతల విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై రాళ్ల దాడి చేయడం తీవ్రమైన ఆక్షేపణీయ విషయమని వైయస్సార్ వయోజన విద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంజ సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా ప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్అండ్‌బి అతిధి గృహంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ అనునిత్యము ప్రజలకు ప్రజాప్రతి నిధులకు రక్షణగా పనిచేస్తున్న పోలీసులను దుర్భాషలాడటం అవమాన పరచడం వారిపై దాడి చేయడం అనేటువంటిది ప్రజాస్వామ్య పరిపాలనలో ఏ రాజకీయ పార్టీచేసినా ఆమోద యోగ్యమైనది కాదన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి శాంతిభద్రతలు అందిస్తున్న పోలీసు వ్యవస్థకు వారి కుటుంబాలకు మరింత రక్షణ కల్పించేలా చట్టపరమైన చర్యలు చేపట్టవలసిందిగా వారు కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ రెడ్డి ఉమామహేశ్వర రెడ్డిలు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు పీహెచ్‌సీలో శనివారం కొన సాగిన వ్యాక్సినేషన్ ప్రక్రియను జిల్లా వైద్యాధికారి నాగరాజు తనిఖీ చేశారు. ప్రతి శనివారం ఐదేళ్లలోపు చిన్నారులకు టీకా పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగరాజు ఇక్కడికి చేరుకొని పరిశీలించ దంతో పాటు ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ పీహెచ్‌సీలో అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. అంతకుముందు చిలమకూరు సమీపంలోని చిర్రాజుపల్లె హెల్త్ క్లీనిక్‌ను కూడా ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన ఎర్రగుంట్ల పీహెచ్‌సీ చేరుకొని ఇక్కడి వైద్యులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై మాట్లాడి తగు సలహాలు, సూచనలు చేశారు. ఆయా కార్యక్రమాలలో డాక్టర్లు సురేష్మా, సాయిచరిత, వెంకటచంద్రారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, నాగార్జున, సూపర్‌వైజర్ ఓబులేసు, పీహెచ్ఎన్ వరదమ్మతో పాటు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛరక్షణపై గ్రామీణ పొస్టర్ల ద్వారా అవగాహన

విశాలాంధ్ర-వీరబల్లి : వీరబల్లి మండలం దిగువరాచపల్లి పంచాయతి గ్రామంలో ప్రతివాడలో రచ్చబండ మరియు హైస్కూల్ దగ్గర మరియు అంగన్వాడి సెంటర్ల దగ్గర స్వచ్ఛరక్షణ వాల్ పోస్టర్లు అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగులమ్మ ఈఓపిర్డి రామచంద్రా రెడ్డి పంచాయతీ సెక్రటరీ చంద్రుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పలువురికి రక్తదానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి కళ అను గర్భిణీ పోరుమామిళ్లలోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చేరగా ఆపరేషన్ నిమిత్తం హాస్పిటల్ వైద్య సిబ్బంది బిపాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధుమిత్రులు రక్తం కోసం చివరి క్షణాల్లో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ స్పందించి పోరుమామిళ్ల కు చెందిన షేక్ మున్వార్‌చే బి పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్త దానం చేపించారు.అంతే కాకుండా పట్టణంలోని మరో రెండు హాస్పిటల్స్‌లో రెండు యూనిట్ల ఏ పాజిటివ్ సమాకూర్చారు.ఈ సందర్భంగా సంస్థ పౌండర్ రసూల్ ప్రసాద్‌లు డిగిన వెంటనే స్వచ్ఛందంగా రక్త దానం చేసినదుకు అభినందిస్తు, రక్త దానం చేయాలనే ఉత్సాహవంతులు దయచేసి స్వచ్ఛంద సేవకులు మాలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలకు చేయూతనిచ్చి అత్యవసర పరిస్థితిలో రక్తమందక కొట్టుమిట్టలాడుతున్న రోగుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలనుకుంటే 8125991900, వాట్స్ అప్ నంబర్ కి మెసేజ్ చేయాలని తెలిపారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

చంద్రబాబుపై దాడి సిగ్గుచేటు:బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: రాజకీయంగా చంద్రబాబు ను ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక చంద్రబాబుపై దాడి చేయడం సిగ్గు చేటని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు అన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అసలు రాష్ట్రమా... రావణకాష్టమా అని తీవ్రంగా మండిపడ్డారు. పుంగనూరులో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి రాళ్లదాడి చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులపై యుద్ధభేరి ప్రకటించి టీడీపీ హయాంలో మంజూరు చేసిన సాగు, త్రాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేసి వైసిపి పాలన ఇప్పటికి దాదాపు నాలుగున్నరేళ్ల పూర్తి కావస్తున్నా ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కమీషన్లు దండుకొని రాయలసీమతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశం చేశారని పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడుపై రాళ్లదాడి చేయించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి ఈరోజులు దగ్గర పడ్డాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో జిల్లాకు ఒక సైకో మంత్రిని తయారు చేశారని వీరికి అభివృద్ధి అంటే ఏంటో తెలియదని కేవలం ప్రశ్నించిన వారిపై దాడులు చేయించడమే వీరి పనిగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సుధాకర్, మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, మనీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నాసా ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ఘనవిజయం

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్‌లో ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యార్థులు అమెరికా నాసా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2023 లో శ్రీ చైతన్య వరుసగా వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. విద్యార్థులకు జరిగిన పరీక్షా ఫలితాల్లో రాజంపేట విద్యార్థులు తిరుగులేని విజయాలను సాధించి మెడల్స్ పతకాలను సాధించారని ఏజిఎం రమణయ్య, ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జతిన్ కృష్ణ, నిహార్,అబ్దుల్ అజీజ్, సాయి సుజిత్ మేమెంటోస్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి, కోఆర్డినేటర్ కుటుంబరావు,వైస్ ప్రిన్సిపాల్ అనూష, అకాడమీకి డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, నాసా ఇన్చార్జ్ శ్వేత వెంకటసుబ్బయ్య , ప్రైమరీ ఇన్చార్జ్ కస్తూరి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విజయవాడలో శ్రామిక జనగర్జన విజయవంతం చేయండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నలిగిపోతున్న కార్మిక వర్గం నరేంద్ర మోదీని గద్దె దించాలి, దేశాన్ని రక్షించాలి అనే నినాదంతో విజయవాడ నగరంలో ఆగస్టు 9న శ్రామిక జనగర్జనను విజయవంతం చేయాలని శనివారం ఉదయం స్థానిక మదనపల్లి సివిల్ సప్లయ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. రాష్ట్రంలోని సివిల్ సప్లయ్ కార్మికుల సమస్యలు ఇతర కార్మిక వర్గం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా 9వ తేదీన అన్ని రాష్ట్ర రాజధాని కేంద్రాల్లో ఆందోళనకు పిలుపునిచ్చాయని, అందులో భాగంగా విజయవాడలో శ్రామిక జనగర్జనలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఆందోళన భాగంగానే ఆగస్టు 6,7 తేదీలలో అన్ని రాష్ట్రంలోనే మున్సిపాలిటీలలో కార్యక్రమాలు నిర్వహించాలని నినాదాన్ని సైకిల్, మోటార్ ర్యాలీల ద్వారా ప్రచార కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. 6,7 తేదీలలో ప్రచార జాతాలు, 8న మానవహారాలు జయప్రదం చేయాలని కోరారు. చేయి చేయి కలిపి కార్మిక, కర్షక, ప్రజా ఐక్యతను చాటే విధంగా మానవహారాలు చేపడతామని తెలిపారు. కార్మికులకు రక్షణగా ఉన్న 42 కార్మిక చట్టాల రద్దు, నాలుగు లేబర్ కోడ్స్ ప్రవేశపెట్టడం, దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయటం, విశాఖ స్టీలు, గంగవరం పోర్టు లాంటి వాటిని ప్రైవేటీకరించడాన్ని కార్మికులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. దేశాన్ని ఇటువంటి శక్తుల నుంచి కాపాడుకోవడానికి ఈ ఆందోళన నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రజలు, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళనను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు రెడ్డప్ప, తిరుమలప్ప,సురేష్ కుమార్, నరసింహులు,అయ్యాబ్, వీరాంజనేయులు, రఫీ, ఆంజనేయులు, దిలీప్, తదితరులు పాలొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సర్వ సభ్య సమావేశానికి రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి విచ్చేయడం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో మండల సమస్యలపైన చర్చించి వెంటనే సంబంధిత అధికారులకు తక్షణమే సమస్యలన్నీ పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి గడికోట ఉషారాణి, మండల ప్రజాప్రతినిధులు, కో-ఆప్షన్ మెంబర్స్, సర్పంచులు, ఎంపీటీసీలు, తాహసిల్దార్, ఎంపీడీవో, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అరాచకాలను ఎదుర్కొంటాం

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్

విశాలాంధ్ర-బి కొత్తకోట: రాష్ట్రంలోనే వైసిపి అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని వారి బెదిరింపులకు బెదిరే ప్రసక్తే లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్ అన్నారు. ఈ సందర్భంగా బి.కొత్తకోటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోఆమే మాట్లాడుతూ చంద్రబాబు లోకేష్ పర్యటనలకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో వైసిపికి ఓటమి భయం పట్టుకుందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల వైసిపీ పాలనలో తంబళ్ళపల్లి నియోజకవర్గములో జరుగుతున్నటువంటి దాడులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం పై యుద్ధభేరి అనే నినాదంతో చేస్తున్న పర్యటనల్లో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గం లోని అంగళ్లు ,పుంగనూరు లో జరిగిన వైసిపి అల్లరి మూకలు రాళ్లదాడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉందని ఆమె తెలిపారు. జడ్ ప్లస్ భద్రత ఉన్న నాయకుడు పర్యటనల్లోకి అల్లరి మూకలు చొరబడే వరకు పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. టిడిపి కార్యకర్తలపై వైసిపి నాయకులు దాడి చేస్తుంటే పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. అడుగడుగున ఆటంకాలు సృష్టించిన వైసీపీ అల్లరి మూకలను తెదేపా శ్రేణులు తరిమికొట్టాయని రాబోయే రోజుల్లో ఇలాగే జరిగితే మిమ్మల్ని కూడా ప్రజలే తరిమే రోజులు దగ్గరకు వస్తాయని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో చావిడి కిట్టన్న, ప్రభాకర్, గట్టు ,చంద్రన్న ,మధార్ వల్లి పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.శ్రీనివాసులు నాయక్

విశాలాంధ్ర-పీలేరు: విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం అని పీలేరు సివిల్ జడ్జి ఎం శ్రీనివాసులు నాయక్ అన్నారు. శనివారం ఉదయం స్థానిక చిత్తూరు రోడ్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం లో ఏర్పాటుచేసిన న్యాయ సేవా సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలు గురించి అవగాహన కల్పించారు. పోక్సో యాక్ట్, చైల్డ్ అబ్యూజ్, సెక్సువల్ అఫెన్స్,1983 లీగల్ అథారిటీ, సీనియర్ సిటిజన్స్, మీడియేసన్, లోక్ అదాలత్, హిందూ వివాహ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, న్యాయవ్యవస్థ, ఎఫ్.ఐ.అర్, ఎడ్యుకేషన్ రైట్స్ తదితర అంశాలపై వివరించారు బాలికలు కొంతమంది మోసగాళ్ళు చెప్పే మాయమాటలకు లొంగి హ్యూమన్ ట్రాక్ లో పడకూడదని హితవు పలికారు. పై కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.బేబీ కరుణ, టీజీటీలు ఎస్.మాధవి, జి.జయశ్రీ, ఎస్.శిరిన్, పి.రమణమ్మ, సి.హెచ్ నిరంజిని, ఫిజికల్ డైరెక్టర్ వై.అంజలి దేవి, క్రాఫ్ట్ టీచర్ డి.అనురాధ, హెల్త్ సూపర్వైజర్ కె.ప్రమీల, జూనియర్ లెక్చరర్ జి.శివలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలు

విశాలాంధ్ర-పీలేరు:- రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన పీలేరు -కలకడ జాతీయ రహదారిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. పీలేరు మండలం బోడు మల్లు వారి పల్లి పంచాయతీ ఎల్లంపల్లి కి చెందిన దినేష్ కుమార్ (15), గంగాధర్ (25) అనే యువకులు తమ ద్విచక్ర వాహనంలో దుర్గం వారి పల్లెకు వెళుతుండగా మలుపు వద్ద ఓ ట్రాక్టర్ అతివేగంగా ఢీకొనడంతో గంగాధర్ అక్కడి కక్కడే మృతి చెందాడు. క్షతగాత్రులను ప్రథమ చికిత్స నిమిత్తం తరలించగా గంగాధరం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దినేష్ కుమార్ పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయా హాస్పిటల్ కు తరలించారు.

భవనాలు పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రాధాన్యత భవనాలు పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ పేర్కొన్నారు. శనివారం వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ గిరీషా పీఎస్ మాట్లాడుతూ ప్రాధాన్యత భవనాలు పెండింగ్ పనులను పూర్తి చెయ్యాలని స్పష్టం చేశారు. హౌసింగ్ కార్యక్రమం కింద స్టేజ్ కన్వర్షన్ పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. నా నేల - నా దేశం ("మేరి మిట్టి, మేరా దేశ్") ప్రచారం మన సాంస్కృతిక మూలాలను, జాతీయ గుర్తింపును కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పే విధంగా జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. హౌసింగ్ లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హౌసింగ్, ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, రెవెన్యూ, రీసర్వే, జాతీయ రహదారులకు, టవర్లకు భూ సేకరణ, పీఆర్ ఆర్డీ కింద ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ, స్వామిత్ర, జాతీయ చేనేత దినోత్సవం, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, డైరీ డెవలప్మెంట్, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, ఆడుదాం ఆంధ్ర, వైయస్సార్ అచీవ్మెంట్ అవార్డులు, తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, హౌసింగ్ పిడి శివయ్య, జిల్లా అగ్రికల్చర్ అధికారి చంద్రనాయక్, డిపిఓ ధనలక్ష్మి, విఎస్ డబ్ల్యూఎస్ ఏఓ మనోహర్ రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ప్రసన్నకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

నాడు నేడు పనులలో అలసత్వం వహిస్తే చర్యలు: డిఈవో

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: నాడు నేడు పనుల లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మదనపల్లె తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని నాడు-నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పనుల పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఈ నెలాఖరు కు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉప విద్యాధికారి కృష్ణప్ప ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల బదిలీ పై ఎంఇఓ 2లుగా వచ్చిన వారు, ప్రధానోపాధ్యాయుల సంఘ బాధ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి కు సత్కరించారు.

చంద్రబాబుపైశాచికత్వానికి ఈ దాడి పరాకాష్ట

మాజీ జెడ్పిటిసి జయరామచంద్రయ్య

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రానికి సుపరిపాలన అందించాలి, రాష్ట్ర ప్రజలకు వారికి అనుకూలమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి లక్కి లబ్ది చేకూర్చాలి, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలిఅప్పుడే ప్రజలు కూడ అందరిస్తారు అలాంటి తమ నాయకుడే సీఎం జగన్మోహన్ రెడ్డిఅని పీలేరు నియోజకవర్గం పీలేరు నియోజకవర్గకేవీ.పల్లి మాజీ మండల జడ్పిటిసి జయరామ చంద్రయ్య (జయన్న) వ్యాఖ్యానించారు. ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే దేశంలోనే అగ్రగామిగా రాజకీయ ఉద్దండుగా వెలిగిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెద్దాయనకు ఎన్ని జిమ్మిక్కులు, కుయుక్తులు చేసిన ఆయన పోటికి ఎవరు సాటి లేరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటిసి జి.జయ రామచంద్రయ్య, ముప్పిరెడ్డి సుబ్బారెడ్డి, శ్యామంచల సిద్దయ్య, తెల్ల చీర ఆంజనేయులు, కిరణ్ నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సూర్యప్రకాశ్ రెడ్డి, కాటమయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-రాజంపేట: హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పదివేల రూపాయల విలువచేసే విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నరసారెడ్డి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి రఘునాథ రాజు పాల్గొని ప్రసంగిస్తూ హెల్పింగ్ హాండ్స్ సంస్థ నిర్వహిస్తున్న సేవలను కొనియాడారు. భావిభారత పౌరులైన విద్యార్థులకు ఉచితంగా విద్యాసామగ్రిని అందజేయడం ప్రశంసనీయమని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు పలుకూరు వెంకటరమణ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామమూర్తి, మణి, ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

తాహసీల్దార్ కార్యాలయంలో ఏసిబి అధికారుల దాడి

రూ. 40వేల నగదు స్వాధీనం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె సుండుపల్లె మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడి చేసి 40 వేల రూపాయల నగదు, సుండుపల్లె తాహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మౌళి కిరణ్‌లను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏసిబి ఎఎస్పి, కడప ఇంచార్జీ ఏఎస్పి దేవప్రసాద్ మాట్లాడుతూ సుండుపల్లె మండలం యర్రమనేని పాలెం పంచాయతి కుంటల ముందరకు చెందిన ప్రభంజన్ రెడ్డి ఫిర్యాదు మేరకు తహసిల్దార్ కార్యాలయంపై కడప ఏసిబి అధికారులు, సిబ్బందితో కలిసి దాడి చేసి రైతు నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, తాసిల్దార్ లు 40 వేల రూపాయలు నగదు తీసుకుంటుండగా ప్రత్యక్షంగా వీక్షించిన ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ప్రభంజన్ రెడ్డి తనకున్న భూమి ఎకరా 49 సెంట్లు ఆన్ లైన్ కోసం దరఖాస్తు చేయగా ఆ భూమి ఆన్ లైన్ కోసం అధికారులు నగదు డిమాండ్ చేయగా లంచం ఇవ్వడం రైతుకు ఇష్టం లేక ప్రభుత్వం ఏర్పాటు చేసిన 14400 నంబరుకు స్పందనకు ఫిర్యాదు చేసినట్లు ఏఎస్పి దేవ ప్రసాద్ తెలిపారు. శనివారం రైతు నగదు ను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తాసిల్దార్‌కు ఇచ్చే సమయంలో ఇద్దరినీ అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఆశా వర్కర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన 15 మంది ఆశా వర్కర్లకు శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు నియామక పత్రాలు అందజేశారు. రైల్వేకోడూరు మండలంలో ఇద్దరికి, పుల్లంపేట మండలంలో ముగ్గురికి, పెనగలూరు మండలంలో ముగ్గురికి, చిట్వేల్ మండలంలో ఇద్దరికి, మక్కావారిపల్లి ఒకరికి, ఓబులవారిపల్లి ఒకరికి వై కోట ఒకరికి, శెట్టిగుంట ఇద్దరికి, చొప్పున మొత్తం 15 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో స్థానిక ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడంలో ఆశా కార్యకర్తలది కీలక పాత్ర అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ సురేష్, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, డిప్యూటీ డిఎంహెచ్ఓ చెన్న కృష్ణ, మెడికల్ ఆఫీసర్ శేఖర్, సీనియర్ అసిస్టెంట్ సిద్ధిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రికి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్‌రే, కాన్పుల ఓపి మందుల ప్రత్యేక గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ రూ.7కోట్లతో నూతన భవనాలు ఏర్పాటు చేశారని ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే ప్రసూతి సంఖ్యను పెంచాలని డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందించాలన్నారు. కొత్తగదులు ఏవైనా అవసరం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో ప్రమోషన్ పై డిసిహెచ్ఎస్ అన్నమయ్య జిల్లా ఆఫీసర్‌గా వెళ్లిన సందర్భంగా డాక్టర్ డేవిడ్ సుకుమార్‌కు కమిటీ సభ్యులు ఎంపీడీవో వెంకటరామిరెడ్డి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలోఫర్ బేగం, డాక్టర్లు ధరణి, భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : దినసరి కూలీ బరిగెల నరసింహులు తన కూతురు శిరీష (26) కనిపించలేదని శనివారం పోలీసుల దృష్టికి తెచ్చాడని ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు పాత్రికేయులకు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా కనమలకాలవ గ్రామానికి చెందిన బరిగెల నరసింహులు జీవనోపాధి కోసం కుటుంబంతో కలిసి రైల్వేకోడూరు మండలానికి వచ్చారన్నారు. శిరీష ఎవరికైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

యంజెఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో జరిగిన ఎంపికలలో 19 మంది విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-పీలేరు: -పీలేరు పట్టణం లోని ఎం జె ఆర్ కళాశాలలో హైదరాబాద్ కు చెందిన "పుఉణ్ణల్" హెచ్ ఆర్ బాల భార్గవ్ ఆధ్వర్యంలో 90 మంది విద్యార్థులు హాజరు కాగా గ్రూప్ డిస్కషన్ మరియు ముఖా ముఖి ఇంటర్వ్యూ లో మొత్తం 19 విద్యార్థులు ఎంపికయ్యారు ఉద్యోగాలకు ఎంపికైనా విద్యార్థులకు సంవత్సరానికి 2.5 లక్షల వేతనం అందుకుంటారని ప్లేసిమెంట్ ఆఫీసర్ సందీప్ రెడ్డి తెలియజేసారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డా ఎన్ సుధాకర్ రెడ్డి అభినందించారు. అలాగే కళాశాల చైర్మన్ ఎం పీ అవినాష్ కుమార్ రెడ్డి గారు విద్యార్థులతో ముచ్చటిస్తూ రానున్న రోజులలో మరిన్ని మల్టీ నేషనల్ లెవెల్ కంపెనీస్ ను మన కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరపబోతున్నట్టు ఈ సందర్భంగా తెలియచేసి ఎంపికైన విద్యార్థులను అభిమానందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ లు రెడ్డి ఖాసీం, చంద్ర శేఖర్, మనోహర్, కేశవ్ గుప్తా, మల్లయ్య, వెంకటరమణ, మధులిక అండ్ ఆశ్రియా భాను పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రాజెక్టులకు శనిగ్రహంలా ప్రభుత్వం అడ్డంకి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర వ్యాప్తంగా వున్న ప్రాజెక్టులకు వైసీపీ ప్రభుత్వం శని గ్రహంలా అడ్డంకి సృష్టిస్తోందని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో అయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాజెక్టుల సందర్శన యాత్రలో భాగంగా వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు పర్యటిస్తున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు యాత్రను అడ్డుకోవాలని వైసీపీ మూకలు ప్రయత్నాలను అడుగడుగునా ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గాలేరు - నగరి, హంద్రీ నీవా, తెలుగు గంగ ప్రాజెక్టుల పనులను జగన్ అటకెక్కించాడన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ అభివృద్ధి పనులు చేసినా పీఎల్అర్ కంపెనీకే ఎందుకు కట్టబెడుతున్నారని అడిగారు. శుక్రవారం అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో చంద్రబాబు పర్యటనను అధికార పార్టీ నాయకులతో పాటు పోలీసులు కూడా అడ్డుకోవడం విడ్డూరంగా వుందన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమే అని గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష, టీడీపీ పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ, టీడీపీ నాయకులు వాసు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ సర్కిల్లో రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమానికి జనసేన నాయకులు శ్రీకారం చుట్టారు.పాత బస్టాండ్ కూడలిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ మలిశెట్టి వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగా ఇక్కడ ఈ గొప్ప కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో మలిశెట్టి వెంకటరమణ రాజంపేటలో ప్రజలు ఆదరణతో కచ్చితంగా గెలుస్తాడని ఆయన గెలిస్తే ఎన్నో వేల మందికి పేద బడుగు బలహీన వర్గాల వారందరికీ కూడా న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, పోలిశెట్టిరజిత, భాస్కర్ పంతులు, సుబ్బరాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతగా విధులను నిర్వహించండి

విశాలాంధ్ర- రామాపురం : విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ ఆశ వర్కర్ల సేవలను నిర్వర్తించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు మండలంలో శనివారంకొత్తగా విధి నిర్వహణలో చేరిన ఆశా వర్కర్లకు ఉద్యోగ నియామక పత్రాలను మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో స్థానిక పిహెచ్సి పరిధిలో ఇద్దరికీ ఆశా వర్కర్లగా రావడం సంతోషదాయకమన్నారు. గ్రామాలలో ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి సేవలను అందించి గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఉద్యోగ నియామక పత్రాలు పొందిన షేక్ సల్మ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. విధి నిర్వహణను సక్రమంగా. నిర్వహిస్తానని ఆమె తెలిపారు.

సుప్రీంకోర్టు తీర్పు మోడికి,అమిత్‌షాకు చెంప పెట్టు

పిసిసి డెలిగేట్ లీలా శ్రీనివాస్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలుశిక్ష స్టే విధిస్తూ సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం ప్రధాని మోడికి, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు చెంప పెట్టు అని పిసిసి డెలిగేట్ లీలా శ్రీనివాస్ కొండేటి పేర్కొన్నారు. శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఇప్పటికైనా బిజెపి కక్ష సాధింపు రాజకీయాలు పూర్తిగా మానుకోవాలన్నారు.సత్యమేవ జయతే అంతిమ విజయం సత్యానిదే అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతారన్నారు. దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పార్లమెంట్‌లో గళం విప్పుతారన్నారు. అంతిమవిజయం కాంగ్రెస్ పార్టీదే అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారు, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.

మిట్స్ విద్యార్థులు కాంచీపురం ఇంటెన్షిప్ ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లి: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం లో బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న పీ. పవిత్ర మరియు కె. సాజిద లు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, కాంచీపురం లో ఆరు వారాలు ఇంటెర్షిప్ లో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కంప్యూటర్ సైన్స్‌లో రీసెర్చ్ ఇంటర్న్‌షిప్ (రిస్క్) లో భాగంగా మెషిన్ లెర్నింగ్ యూసింగ్ పైథాన్ పై విద్యార్థులకు ఈ ఇంటెర్షిప్ లభించినట్లు, విద్యార్థులకు ఇందులో కోవిడ్ ఫేస్ మాస్క్ డిటెక్షన్ ఉసింగ్ సి యెన్ యెన్ అల్గోరిథం పై పరిశోధనలు చేసినట్లు ఆయన అన్నారు. అక్కడ పనిచేస్తున్న ప్రొఫెసర్ కాకర్ల జగదీశ్ ఆధ్వర్యం లో ఈ ఇంటెర్షిప్ చేసినట్లు విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారని, ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థిని ట్రిబుల్ ఐటీ కి ఎంపిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఇండ్ల చెరువు అశ్విని శ్రీకాకుళంలోని ట్రిబుల్ ఐటీ కళాశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తెలిపారు. ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థినికి పాఠశాల నందు శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అశ్విని పదవ తరగతిలో 557 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం సంతోషదాయకమన్నారు. తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో, విద్యపై ఆసక్తితో విద్యనభ్యసించారన్నారు. మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించాలనీ, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనీ ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థులు అశ్విని ని ఆదర్శంగా తీసుకుని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ సుధీర్ రాజు , ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పీలేరు పంచాయతీ

విశాలాంధ్ర-పీలేరు:- ప్రగతి పథంలో పీలేరు పంచాయతీ ముందుకు దూసుకెళుతున్నదని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డిల సహాయ సహకారాలతో పీలేరు పంచాయతీకి యుద్ధ ప్రాతిపదికన 20 విద్యుత్ స్తంభాలను కేటాయించడం జరిగిందని అన్నారు. సమస్యలున్న ఉన్న అయా వార్డులలో నూతనంగా విద్యుత్ స్తంభాలను అమర్చి వారికి విద్యుత్ ను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పీలేరు పంచాయతీ లోని ప్రతి వార్డులో వార్డు సభ్యులతో తిరిగి పీలేరు పంచాయతీ సమస్యలను పరిష్కరిస్తున్నామని అలాగే సీఎం జగన్ ను ఆశీర్వదించాలని రానున్న ఎన్నికలలో వైసిపి మరో ప్రభంజనం సృష్టించినందుకు ప్రజలసహాయ సహకారాలు అవసరమని పీలేరు ప్రజలకు కోరామని తెలిపారు. అదేవిధంగా వారపు సంతలో విద్యుత్ స్తంభాలు ఏర్పాట్లు కూడ చేస్తామని తెలిపారు.ఆర్టీసీ నల్లగుట్ట సమీపంలో జరుగుతున్న డ్రైనేజీ క్లీనింగ్ పనులను జేసీబీతో పరిశీలించడం జరిగిందని పద్మావతి నగర్‌లో ప్రజలతో వారి పరిధిలోని సమస్యలపై ఆరా తీశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓ ప్రసాదరెడ్డి,శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్,వైస్ ఎంపీపీ ఎస్వీ చలపతి, వార్డుమెంబర్లు,ఖాదార్ బాషా,విక్టర్ వెంకట్రమణారెడ్డి,అబిద్,ట్రాన్స్‌కో ఏఈ పురుషోత్తం, నాయకులు సద్దాం,నూర్,బోధేష్ పాల్గొన్నారు.

'నా భూమి నా దేశం'ని విజయవంతం చేయాలి

- జగనన్న సురక్షకు సంబంధించిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి...
- 100 శాతం గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పూర్తి కావాలి
- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జాతీయస్థాయిలో జరగబోయే నా భూమి నా దేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. నా భూమి నా దేశం (మేరి మాటి మేర దేశ్), జగనన్న సురక్ష, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో, హౌసింగ్ ఇ-కె వై సి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్.. ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులతో శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నాభూమి భూమి నాదేశం అనే కార్యక్రమం ఆగస్టు 9 నుంచి దేశవ్యాప్తంగా జరగబోతోందని.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధమవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నా భూమి నా దేశం అనే కార్యక్రమంలో ఆరు అంశాలు ఉంటాయని కలెక్టర్ తెలియజేశారు. ఈ ఆరు అంశాలు వరుసగా... శిలాఫలకాలను ఏర్పాటు చేయడం, ప్రతిజ్ఞ చేయడం, మొక్కలు నాటడం వీరులకు వందనం, జాతీయ జెండాను ఎగరవేయడం, మట్టిని సేకరించడం. ఆగస్టు 9 కల్లా గ్రామ మరియు మండల స్థాయిలలో శిలాఫలకాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల సమక్షంలో వాలంటీర్ల సేవలను వినియోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనబోయే ప్రతి ఒక్కరు శిలాఫలకం దగ్గర లేదా నాటిన మొక్కల దగ్గర సెల్ఫీ చిత్రాన్ని తీసుకొని సంబంధిత వెబ్సైట్ నందు అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. శిలాఫలకం దగ్గర రెండవ అంశమైన "ప్రతిజ్ఞ చేపట్టడం" నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అటవీ శాఖ తో సమన్వయం చేసుకొని మూడవ అంశమైన "మొక్కలు నాటడం" కార్యక్రమాన్ని చేపట్టాలని తెలియజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉన్న "స్వాతంత్ర సమరయోధులను సన్మానించడం" నాలుగవ కార్యక్రమంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఐదవ అంశంగా "ఆగస్టు 15న జాతీయ జెండాను ఎదురవేయడం" ఉంటుందని, ఆరవ కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లాలోని "30 మండలాలలో మట్టిని సేకరించాలని" అధికారులను ఆదేశించారు. గ్రోస్ ఎన్రోల్మెంటరీ షో గురించి మాట్లాడుతూ.. ఎటువంటి తప్పులు లేకుండా ఎన్రోల్మెంట్ జరగాలని పంచాయతీ సెక్రటరీలు డిజిటల్ అసిస్టెంట్లు వాలంటీర్లకి తగు సూచనలు చేయాలని, గ్రామ సచివాలయాలలో పనిచేసే ప్రతి ఒక్కర్ని ఇందులో భాగస్వాములను చేయాలని సూచించారు. 100 శాతం ఎన్రోల్మెంట్ పూర్తవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. రీ సర్వే గురించి సమీక్షిస్తూ ఆర్డీవోలు తాసిల్దార్లు ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న సురక్ష పథకం పై సమీక్షిస్తూ పథకాలకు సంబంధించిన సమస్యలను వెల్ఫేర్ అసిస్టెంట్లు త్వరగా పరిష్కరించాలని, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని సూచించారు. గృహ నిర్మాణం పై సమీక్షిస్తూ విద్యుత్ మరియు నీటి సౌకర్యాల వ్యాలిడేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద అవార్డులకు భువన్ యాప్ లో జియో టాగ్ తో ఉన్న ఫోటోలను అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పూర్తయిన ఇళ్లకు సంబంధించి వీడియో టెస్టిమోనియల్స్ తయారు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు..

అల్లి చేరిక వైసీపీకి బలమా..బలహీనమా..?

- కష్టపడ్డ వారికి మొండి చెయ్యి !
- నూతన నటులకు షేక్ హ్యాండ్ !

విశాలాంధ్ర - చెన్నూరు : ఇటీవల వైసీపీలో చేరి శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన అల్లి శ్రీరామమూర్తి పై పలు సందేహాలు వినిపిస్తున్నాయి. ఆ పార్టీలోని బీసీ సీనియర్ నేతలు, మైనార్టీ సీనియర్ నేతలు గుర్రు మంటున్నారు. ప్రమాణ స్వీకారానికి కూడా సీనియర్లు హాజరు కాకపోవడం విశేషం. ప్రమాణ స్వీకారంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. పార్టీలో 10 సంవత్సరాలుగా జెండాలు మోస్తూ పార్టీని అంటిపెట్టుకొని సేవ చేస్తున్న ఎందరో బిసి వర్గానికి చెందిన నాయకులు ఉండగా, పార్టీలో చేరి పట్టుమని పది రోజులు కానీ వ్యక్తికి పదవి ఇవ్వడంపై కష్టపడ్డ వారికి మొండి చెయ్యి, నూతననంటులకు షేక్ అండ్ అన్నట్లు ఉందని చెప్పుకుంటున్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన నేతలు అసంతృప్తి జ్వాలలు కక్కుతున్నారు. కొందరు స్థానిక ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తున్నారు అన్న ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. అల్లిపై తన సామాజిక వర్గంతో పాటు తమ కుటుంబ సభ్యులు కూడా అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీసీ వర్గానికి చెందిన దేవాంగ కులమునకు సుమారు 3500 పైచిలుకు ఓట్లు చెన్నూరులో ఉండడంతో, ఆ సామాజిక వర్గాన్ని ఆకర్షించేందుకు ఈ పదవిని కట్టబెట్టినట్లు తెలుస్తుంది. అంతేగాక కేవలం పదవి ఇస్తామని చెప్పి పార్టీలోకి ఆహ్వానించడం పై కూడా పలు విమర్శలు వెలివెత్తుతున్నాయి. పార్టీలోకి కొత్తనీరు వస్తుంటే పాత నీరు పోతుందన్న భావన కూడా లేకపోలేదు. ఇక పార్టీ కోసం ఎంత కష్టపడ్డా తమ పరిస్థితి ఇంతే కదా అని నేతలు మండిపడుతున్నారు. ఏది ఏమైనా అల్లి రాక పార్టీకి బలం కంటే బలహీనమె ఎక్కువగా ఉన్నట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్లుగా సైకిల్ పై స్వారీ చేసిన ఆ నాయకుడు, ఈ ఫ్యాన్ కింద ఎక్కువ రోజులు ఉండే అవకాశాలు లేవని అతనికి సైకిల్ పై ఉన్న మోజు తగ్గదు అన్న భావన నాయకులలో ఒకింత వినిపిస్తోంది. తను ఏమైనా మాతృ పార్టీకి మొగ్గుచూపుతాడని వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపు కోసమే కృషి చేస్తాడు అన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ అల్లి రాక టిడిపికి మేలు జరుగుతుందే తప్ప వైసీపీకి ఏమాత్రం ప్రయోజనం కలగదని పార్టీలో విస్తృతంగా వినిపిస్తోంది. ఇప్పటివరకు తమ కష్టాన్ని గుర్తించని పార్టీకి తమ సత్తా ఏమిటో చూపాలని సీనియర్ నాయకులు, నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. నిన్న వచ్చిన వ్యక్తికి పార్టీ కోసం ఏదో త్యాగాలు చేసిన విధంగా పదవులు కట్టబెడితే, ఆది నుండి పార్టీని మోసిన మాలాంటి వారికి ఎంత చేసిన గుర్తింపు ఉండదని భావిస్తున్నారు. ఇక ఇలానే ప్రశ్నించకుండా ఉంటే భవిష్యత్తులో సీనియర్ నాయకులకు పక్కకు తీసేసి, నూతన నటులను అందలమెక్కించే పరిస్థితి కల్పిస్తారని నేతలంతా మండిపడుతున్నారు. పైగా రేపు ఎన్నికల ప్రచారానికి వచ్చేటప్పుడు పై స్థాయి నాయకులను నిలదీయాలని భావిస్తున్నట్లు గుసగుసలు విని పిస్తున్నాయి.

స్నేహమేరా ఊపిరి.. స్నేహమేరా జీవితం

- నేడు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం

- విశాలాంధ్ర -రాజంపేట: అమ్మా నాన్నలు, బంధువుల్ని దేవుడే సృష్టించి స్నేహితులను మాత్రం ఎంపికచేసుకునే అవకాశం మనకే ఇచ్చాడు. అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే మాట స్నేహం. స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. మంచి స్నేహితుడిని సంపాదించుకుని భద్రంగా కాపాడుకుంటే వారు జీవితాంతం సంతోషంగా ఉంచుతారు. మనలా ఆలోచించి, గురువులా బోధించి, తప్పు చేసినప్పుడు మందలించే వ్యక్తి నిజమైన స్నేహితుడు. మంచి స్నేహితుల మధ్య ఎలాంటి మొహమాటాలు, రహస్యాలు ఉండవు. కష్టంలో కలత చెందిన మనసుకి వెన్నలా చల్లదనాన్ని, ప్రశాంతతను కలిగించే దివ్యౌషధం స్నేహం. నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవ సందర్భంగా విశాలాంధ్ర ప్రత్యేక కథనం.స్నేహం ఓ మధురమైన అనుభూతి. దీనికి వయసుతో సంబంధం లేదు. బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు అందరిలోను స్నేహ భావం ఉంటుంది. ఆ అనుభూతి పొందితేనే విలువు తెలుస్తుంది. భార్యతో కూడా చెప్పుకోలేని సమస్యలను ఆత్మీయ స్నేహితులతో నిర్మొహమాటంగా చర్చించవచ్చు. స్నేహం ఉన్నచోట అనుమానం, కోపం, ద్వేషం కూడా దరిదాపులకు రావడానికి భయపడతాయి. స్నేహం అద్భుతమైంది. స్నేహానికి ఎల్లలు లేవు. నిజమైన మిత్రులకు మించిన ఆస్తి లేదు.మహాభారతంలోనూ కర్ణ, దుర్యోధనల చెలిమి నేటికీ ఆదర్శం. తనను గౌరవించిన దుర్యోధనుడి వెంట మరణం వరకు ఉన్న కర్ణుడు...స్నేహం కోసం ధర్మాన్ని ఎదరించి, తన ప్రాణాలను వదిలాడు. కురుక్షేత్ర సంగ్రామం జరుగుతున్న ఒకనాటి రాత్రి శ్రీకృష్ణ పరమాత్మ కర్ణుడి శిబిరానికి వచ్చాడు. కర్ణా... అని పిలవగానే కృష్ణుడి గొంతు విని వడివడిగా వచ్చి కర్ణుడు నమస్కరించాడు. 'కృష్ణా... ఏమిటీ ఇంత రాత్రి వేళ ఈ రాక' అన్నాడు. కర్ణుడికి జన్మ వృత్తాంతం చెప్పి పాండవుల పక్షంలోకి రమ్మని శ్రీకృష్ణుడు కోరుతాడు. దీనికి కర్ణుడు చిన్నగా నవ్వి కృష్ణా, నేనెవరన్నదీ నాకు తెలుసు. కురుక్షేత్ర సంగ్రామంలో గెలుపొందేది పాండవులే. ధర్మం పాండవుల పక్షాన ఉంది కనుక నేనువ్వు పాండవుల పక్షాన చేరి ధర్మ సంరక్షణ చేస్తున్నావు. అధర్మ వర్తను లైన కౌరవులు ఎన్నటికీ గెలవరు. ఆ విషయం నాకూ తెలుసు అన్నాడు. ఇంత తెలిసినవాడివి పాండవుల పక్షాన ఎందుకు చేరడం లేదని శ్రీకృష్ణుడు ప్రశ్నించాడు. అందుకు కర్ణుడు... దుర్యోధనుడు నన్ను నమ్ముకునే పాండవులతో యుద్ధానికి సిద్ధపడ్డాడు. నన్ను నమ్మిన దుర్యోధనుడిని ఒంటరిని చేసి పాండవులతో చేరడం మిత్ర ద్రోహం అనిపించు కోదా? నిజమైన స్నేహితునిగా నేను ఉండాలనుకుంటున్నానని తెలిపాడు. తన జన్మ గురించి తెలిసినా, స్నేహితుడిని విడిచి వెళ్లక అతడికి ధైర్యం నూరిపోసిన ధీశాలి కర్ణుడు. స్నేహానికి ప్రతిరూపం అతడు.మంచి స్నేహం వ్యక్తి వికాసానికి బాటలు వేస్తుంది. మిత్రుడు తోడుంటే ఆయుధం ధరించినంత ధైర్యంగా ఉంటుంది. ప్రతి వ్యక్తి జీవితంలోను విలువైన స్నేహాన్ని జీవితాంతం నిలుపుకునే ప్రయత్నం చేయాలి. స్నేహానికన్నా మిన్నా లోకాన లేదురా... అన్నట్లు ఆ విలువైన బంధాన్ని అపురూపంగా కాపాడుకోవాలి.

వై నాట్ పులివెందుల?

మొన్న జరిగిన ప్రజా ప్రభంజనమే సాక్ష్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్మోహన్ రెడ్డి మొన్న నీ నియోజకవర్గం పులివెందులలో టిడిపి జన ప్రభంజనం ఎలా ఉందో చూసి ఉంటారు అనుకుంటున్నాము జగన్మోహన్ రెడ్డి పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతూ. నన్నెవరు చూడలేదులే. అనుకుంటుందంట అలా ఉంది. మీ పరిపాలన, మీరు మీ పాదయాత్రలో ఎన్నో అమలు కానీ హామీలు ఇచ్చారు. అడిగిన వారికి కాదనకుండా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని చేస్తాను అన్నారు ఉద్యోగస్తులకు సి ఆర్ పి వారంలో చేస్తాను పేదలకు ఇల్లు కట్టి తాళం చెవి చేతికిస్తాను పోలవరం 2021 కి పూర్తి చేస్తాను , ప్రత్యేక హెూదా నాకు 25 ఎంపీ సీట్లు ఇవ్వండి కేంద్రం మెడలు వంచి తెస్తాను, మా ఆడపడుచులకు అన్యాయం జరుగుతే దిశా చట్టం ద్వారా. 21 రోజుల్లో శిక్ష వేయిస్తాను..మద్య నిషేధం. డ్వాక్రా లోన్స్ మాఫీ చేస్తాను , ముఖ్యమైంది ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతే ఇక నిరుద్యోగులకు గవర్నమెంట్ ద్వారా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తాను.. కార్మికులకు చేతినిండా పని కల్పిస్తామన్నారు, కరెంట్ బిల్లులు తగ్గిస్తాను విద్య వైద్యానికి బడుగు బలహీన వర్గాలకు ఒక్క రూపాయి ఖర్చు కాకుండా విద్య వైద్యం అందిస్తాను కులము మతం పార్టీ చూడకుండా అందరిని సమానంగా చూస్తాను అన్నారు.నా ఎస్సీలు నా ఎస్టీలు నా బీసీలు. నా మైనార్టీలు అని విడదీసి కుర్చీలు లేని ఆదాయం లేని. పదవులు ఇలా చెప్పుకుంటూ పోతే. ఎన్నో ఇంకెన్నో. ఈరోజు మీ డ్రామాలు ప్రజలకు తెలిసిపోయేసరికి నీ వెన్నులో ఉనుకు పుట్టి ఒక మైండ్ గేమ్ ద్వారా. ప్రజలకు భయపడి పరదాలు ఏసుకొని సచివాలయం పోయే మీరు వై నాట్ 175 అని ప్రజలను బెదిరిస్తూ ఒక ప్రక్క నాకు పేపర్ లేదు టీవీ లేదు నాకు మీరు తప్ప ఎవరూ లేరు నేను మీ బిడ్డను. నన్ను మళ్ళీ గెలిపించండి అని ప్రజలకు మాయ మాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఆ రోజులు పోయాయి అందుకే మొన్న నీ నియోజకవర్గంలో మా చంద్రబాబు మీటింగ్ కు ప్రజలు తండోప తుండాలుగ వచ్చి.ఆయనకు సంఘీభావం తెలిపి నీకు ముచ్చెమటలు పట్టించి నిద్ర లేకుండా చేశారు జగన్మోహన్ రెడ్డి గారు పోయిన ఎలక్షన్లకు ప్రజలకు ఎన్నో మాయ మాటలు చెప్పి. అధికారంలోకి వచ్చావు. ఈసారి ఒక కొత్త డ్రామా వై నాట్ 175 కొత్త డ్రామా తో వస్తున్నారు కనీసం నీ పరువు నీ తండ్రికి తలవొంపులు తేకుండా కనీసం పులివెందులను కాపాడుకుండే ప్రయత్నం చెయ్యి. అక్కడ కూడా మేమే గెలుస్తున్నాము అందుకే మా నాయకుడు. వై నాట్ పులివెందుల అని కార్యకర్తలకు ప్రజలకు దిశ నిర్దేశం చేశారు. మాకు ప్రతి నియోజకవర్గంలో మా నాయకుడి మీద నమ్మకంతో ఐదు నుంచి పది మంది వరకు క్యాండిడేట్లు పోటీ పడుతున్నారు. అందుకే మేము పులివెందుల గెలవబోతున్నాం నీకు ఈ ఎలక్షన్ కు రాష్ట్రంలో క్యాండిడేట్లు కూడా దొరకపోవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 5 డివిజన్ ఇంచార్జి బండి జయ శేఖర్ 39 డివిజన్ ఉపాధ్యక్షులు గౌస్ పీర్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోయిలకుంట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏంగెల్స్ వర్ధంతి సభ వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: శ్రామిక విముక్తి యోధుడు ,సిద్ధాంత కృషీవలుడు , ఫెడరిక్ ఏంగెల్స్ 128 వ వర్ధంతి సభ రాయచోటిలో జరిగింది. ఈ సందర్భంగ సి.పి.ఐ.జిల్లా కార్యదర్శి పి.యల్.నరసింహులు గారు మాట్లాడుతు జర్మనీలో ఉన్నత పారిశ్రామిక కుటుంబ సభ్యుడైన ఏంగిల్స్ తన జీవిత కాలమంతా శ్రామిక ప్రజల విముక్తి కై త్యాగంచేసిన మహానుభావుడు.కార్ల్ మార్క్స్ తో కలిసి అనేక సిద్ధాంత గ్రందాలను రచించారు. స్వంత ఆస్తి ,కుటుంబ పరిణామం, కమ్యూనిస్టు ప్రణాళిక, మరియు అనేక బౌతిక తాత్విక సిద్ధాంత గ్రందాలను రచించారు. మార్క్స్ రచించిన క్యాపిటల్ గ్రందాన్ని ఆయన మరణానంతరం ఏంగిల్స్ సంపూర్ణ త చేకూర్చారన్నారు.ఇటువంటి యోధుడిని మానవ సమాజం మనుగడ సాగించి నంతకాలం మరువలేమన్నారు.ఈ రోజుకి మానవ విముక్తి మార్గంగా మార్క్స్ ఇజం అజేయమైనదిగా మనగలగడానికి ఏగెల్సే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ.అన్నమయ్య జిల్లా సహాయకార్యదర్శి పి.మహేష్, కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సాంబశివ, విశ్వనాథ నాయక్,రైతు సంగం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం

- ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లు మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ మహిళ సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక ఎన్జీవోహంలో జిల్లా నాయ కురాలు మర్రి సుమిత్ర అధ్యక్షతన జిల్లా విస్తృస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .సందర్భం గా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సామాజిక, రాజకీయ,ఆర్థిక రంగాలలో మహిళ లకు సమాన ప్రాతినిధ్యంతో పాటు నిర్ణయాధికారంలో భాగ్యస్వామ్యం చేయడంలో విఫలం చెందారన్నారు.ఇప్పటికీ మహిళలపై జరుగుతున్న హింస,అత్యాచారాలు,అన్యాయాలు,లైంగిక వేధింపులు వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు.అలాగే సంఘటిత,అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న మహిళలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మద్యపానాన్ని దశలవారీగా నిర్మూలిస్తామని నాడు చెప్పి నేడు నిర్మూలించకపోగా కొత్త పేర్లతో కల్తీ మద్యం తయారు చేసి అధిక రేట్లు కొనుగోలు చేయించి పేద ప్రజల ప్రాణాలను బలికొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మహిళలపై జరుగుతున్న దాడులను పూర్తిస్థాయిలో అరికట్టి మహిళలకు భద్రత కల్పించి మద్యపానాన్ని నిర్మూలించాలని, డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు సునీత అరుణ సుబ్బమ్మ కృష్ణవేణి శోభారాణి సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇన్స్పైర్ మనాక్ నామినేషన్లు వేయండి

- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం,జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, మరియు సైన్స్ ఉపాధ్యాయులతో కలసి ఇన్స్పైర్ మనాక్ పోస్టర్ (గోడ పత్రిక) లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనల నుండి పుట్టుకొని వచ్చిన అన్వేషణలకు నామినేషన్ల ను సమర్పించాలని సైన్స్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.2023-24 విద్యా సంవత్సరానికి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు ఇన్స్పైర్ మనాక్ అవార్డుల పేరిట పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ పోటీలకు ఈనెల 31వ తేదీ లోపు నామినేషన్లు సమర్పించాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాల నుండి ఐదు నామినేషన్లు, ప్రాథమికోన్నత పాఠశాల నుండి మూడు నామినేషన్ల చొప్పున ప్రైవేట్ మరియు ప్రభుత్వ అన్ని రకాల యాజమాన్య పాఠశాలలు నామినేషన్లు సమర్పించాలన్నారు. నామినేషన్ల సమర్పణలో ఎవ్వరికి మినహాయింపు లేదన్నారు. ఈ నామినేషన్లను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు, జిల్లా ఉప విద్యాశాఖాధికారులు మరియు జిల్లా సైన్స్ అధికారి పర్యవేక్షించాలన్నారు. ఇన్స్పైర్ నామినేషన్లలో జిల్లాను జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మాడి ప్రకాశ్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు పూజారి రామయ్య, మొఘల్ షమ్ము, మయాన రియాజ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:పట్టణ పరిధిలోని ఎస్టీ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు నోటు పుస్తకాలు వివిధ విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటరమణ, గౌరవ సలహాదారులు శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ప్రయోజకులు కావాలని అన్నారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంతామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్ సభ్యులు శీను, సుజిత్, భుపేష్, రాజేష్ పాల్గొన్నారు.

పిజే సినిమా మంచి విజయాన్ని సాధిస్తుంది

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి యువకుడు యువ హీరో పీలం భరత్ హీరోగా నటిస్తున్న పీజే సినిమా మంచి విజయాన్ని సాధిస్తుందని యూత్ ఐకాన్ వినయ్ కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు చివరి ప్యాచ్ వర్క్ లో భాగంగా సినిమా బృందానికి సంబంధించి నటి, నటులు హీరో భరత్, డైరెక్టర్ సంతోష్ కుమార్, హీరోయిన్లు ప్రీతి రెడ్డి, నిత్యశ్రీ, జబర్దస్త్ అప్పారావ్, ఆర్టిస్ట్ శృతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పీజే సినిమా మంచి విజయం సాధిస్తుందని చిత్ర బృందం తెలిపారు.2023 అక్టోబర్ నెలలో సినిమా విడుదలకు సిద్ధంగా ఉందని హీరో భరత్ తెలిపారు.మన రాయచోటి కి చెందిన యువ హీరో భరత్ పీజే సినిమాని ప్రజలు,యువత , విద్యార్థులు ఆదరించి సినిమాని విజయవంతం చేయాలని యూత్ ఐకాన్ వినయ్ కుమార్ కోరారు.

ఎంఎల్ఏ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా సూపరిండెంటెంట్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా సూపరిండెంటెంట్ ఎస్.ఆయేషా బేగం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం రాయచోటిలోనీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా అందరి సహకారంతో శాఖాభివృద్ధికి కృషి చేస్తానని ఈ ఎస్ చెప్పారు. శాఖాభివృదికి కృషి చేయడంతో పాటు ప్రజల మన్ననలను పొందాలని ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

సచివాలయం వల్లే వాడలు అభివృద్ధి

మాస్టర్ ట్రయినర్ గద్దె చంద్ర శేఖర్ రావు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, ఆర్థిక ఫలాలు, సంక్షేమ ఆర్థికేతర ప్రజలకు అందాలంటే సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగుల పనితీరు పై ఆధారపడిఉందని జిల్లా మాస్టర్ ట్రైనర్ గద్దె చంద్ర శేఖర్ రావు హితవు పలికారు. శనివారం కడప నగరంలో ని నీహార్ శిక్షణా హాల్ లో ప్రభుత్వం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన సచివాలయం ఉద్యోగుల ను ఉదేశించి మాట్లాడారు. ఉద్యోగు లు నీతి నిజాయితీ తో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన పాలన అందించినపుడే అభివృద్ధి అన్ని విధాలా, అన్ని వర్గాలకు అందుతుందనారు. విలువ లతో ,క్రమ శిక్షణ తో ,భాద్యత తో విధులు నిర్వహిస్తూ ,ప్రజలకు అభివృద్ధి ని అందించాలని సూచించారు. నిబంధనలు మేరకు విధులకు హాజరు కావాలని, ప్రజల పట్ల మర్యాద తో నడుచుకోవాలని తెలిపారు. ఎప్పటి కప్పు డు ,నిర్ణీత సమయంలో స్పందన లో వచ్చే సమస్యలు ను పరిష్కరించాలని ఉద్భోదించారు. విధుల పట్ల హుందాతనం గా మసలుకుంటూ , పెండింగ్ లో సమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన వారి పై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ , మెలుకువ తో ఉండాలనీ ,ఏ మాత్రం ప్రజల వద్ద నుంచి డబ్బులు తీసుకోరాదని,అలాంటివారిపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసు కుంటుం దన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవ రత్నాలు ను ,అర్హులైన పేదలందరికి వనగూరేలా కృషి చేయాలని కోరారు. అమ్మ ఒడి విద్య దీవెన, వసతి దీవెన , తదితర సంక్షేమ పథకాలు అమలు ను నిర్వహిన ప్రజలను మెప్పించే విధంగా ఉండాలనీ హితవు పలికారు. విధుల లో ఉంటే దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు ను ప్రభుత్వం తీసుకోవడంలో వెనకడుగు వేయ దన్నారు. విధులు, భాధ్యతలను విస్మరించకుండా క్రమ శిక్షణ తో, భాధ్యత యుతంగా ,అంకితభావంతో ,చిత్తశుద్ధి తో విధులు నిర్వహిస్తూ ,అటు ప్రభుత్వానికి , ఇటు ప్రజలకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మాస్టర్ ట్రైనర్ గద్దె చంద్ర శేఖర్ రావు సచివాలయం ఉద్యోగుల కు ఉద్భోదించారు.

ఇంటి అద్దె చెల్లించలేదని బయటకు గెంటేశారు

- పోలీసులు పట్టించుకోవడం లేదు..
- బాధితురాలు ఆరోపణ

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్: ఇంటి అద్దె చెల్లించలేదని తనను బయటకు గెంటేసి, తన వస్తువులను దాచేశారంటూ బాధిత మహిళ లలితారెడ్డి ఆరోపించింది. శనివారం ఆమె ప్రెస్ క్లబ్లో విలేకర్లతో మాట్లాడుతూ గత 10ఏళ్లగా తాను ప్రశాంత్నగర్లోని సుధాకర్రెడ్డి ఇంట్లో అద్దెకు వున్నానన్నారు. ఇంటి యజమాని సుదాకర్ రెడ్డి కొందరు వ్యక్తులతో కలసి పోలీసుల సాయంతో తనను జూన్ 8వ తేది ఇంట్లోనుంచి గెంటేశారన్నారు. అనంతరం 10వ తేది రాత్రి ఎవరూలేని సమయంలో ఆ ఇంటిలో వున్న వస్తువులను లారీల సాయంతో తరలించి,ఎక్కడో దాచిపెట్టారు అన్నారు. అప్పటి నుంచి తన వస్తువులు ఎక్కడ వున్నాయని తెలపాలని పలుమార్లు కోరటంతో పాటు, పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకపోయిందన్నారు. కట్టుబట్టలతో తాను ఇంట్లో నుంచి వచ్చేశానని, తనకు చెందిన విలువైన వస్తువులు అక్కడే వుండిపోయాయన్నారు. ఇప్పటికైన తన వస్తువులను తనకు అప్పగించాలని లలితారెడ్డి కోరారు.

ముఖ్యమంత్రి సహాయనిధి వరం..

- నియోజక వర్గంలో 10 మంది లబ్ధిదారులకు రూ 24.65 లక్షలు మంజూరు
- లబ్ధిదారులకు చెక్కులను అందచేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అనారోగ్యాల పాలై ఆర్థిక ఇబ్బందులు పడ్డవారికి ముఖ్యమంత్రి సహాయనిది వరంలా మారిందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.నియోజక వర్గంలో 10 మంది లబ్ధిదారులకు రూ 24.65 లక్షలు మంజూరు అయ్యాయి.లబ్ధిదారులకు చెక్కులను స్థానిక నాయకులతో కలసి రాయచోటి వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో అందచేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్య అవసరాల కోసం అప్పులు చేసి వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఆపన్న హస్తంగా ఉపయోగపడుతోందన్నారు.